# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 25, డిసెంబర్ 2024 16 పేజీలు


## దైవ కుమారుడు, పాపుల రక్షకుడే ఏసుక్రీస్తు



- కరుణామయుడు, దయామయుడే ఏసుక్రీస్తు
- దైవ కుమారుడు, పాపుల రక్షకుడే ఏసుక్రీస్తు
- పశువుల పాకలో జన్మించిన ఆయనే క్రీస్తు పూర్వం, క్రీస్తు శకానికి నాంది
- ఏసుక్రీస్తు జననం సర్వలోక రక్షణం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని,ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీసస్ జన్మించి రెండువేల పైచిలుకు సంవత్సరాలుగా కరుణామయుడుగా, దయామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలను అందకుంటున్నారు. క్రీస్తు జన్మించే కాలం నాటికి రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టన్ సీజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభ ఉన్నారో లెక్కించారు.

2లో...

## భూ రికార్డుల్లో అధికారులు తప్పులు చేస్తే..

# ఉద్యోగం ఉష్ కాకీ

- 11వేల మంది విఆర్‌వోల నియామకానికి జరుగుతున్న కసరత్తు



2 లో..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో ధరణీ పోర్టల్ వల్ల తెలంగాణలో పట్టభూములతో పాటు సర్కారు భూములు సైతం ఆగమాగమైపోయాయని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం. సంవత్సర కాలంగా నిపుణుల కమిటీచే సమలోచనలు చేసి, ధరణీ పోర్టల్‌ను రద్దు చేసి, దాని స్థానంలో భూ భారతి బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, రాష్ట్ర గవర్నర్ ఆమోదానికి పంపింది. గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత భూ భారతి చట్టంగా మారనుంది. ధరణీ పోర్టల్‌లో ఆనాడు కొంత మంది రెవెన్యూ అధికారులు చేసిన తప్పుల వల్ల, విలువైన భూములు భూ కబ్జాదారుల వశమైపోయాయని, ప్రభుత్వం సాక్షాదారాలతో గుర్తించినట్లు తెలుస్తుంది.

## వేతనాలకు ఎదురుచూపులు



2 లో

- వేతనాలు అందక 1962 సిబ్బంది వెతలు
- దిన దిన గండంగా కుటుంబ పోషణ
- 1962 సిబ్బందిపై ప్రభుత్వం శీతకన్ను
- వేతనాలు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని వేడుకోలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

ప్రభుత్వ నిబంధనలు ప్రకారం విధులు నిర్వర్తిస్తూ మూగజీవాలకు వైద్య సేవలు అందిస్తూ న్న ఉద్యోగులకు నెలనెలా వేతనాలు సక్రమంగా అందకపోవడంతో కుటుంబ పోషణ కై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మూగజీవాల సేవలో ముందుంటారు కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది కన్నీటి పర్యంతమవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశుసంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలితో అలమటిస్తున్నారు.



2 లో..

## 350 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు పూర్తి చేయాలి

- సిబ్బంది సమయ పాలన పాటిస్తూ స్కానింగ్ పరీక్ష ఫలితాలు త్వరగా అందించాలి
- గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త: రాబోయే 10 నెలల కాలంలో గోదావరిఖనిలో నూతనంగా నిర్మస్తున్న 350 పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండంలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఆసుపత్రి పనులను, గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని, రామగుండం తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదావరిఖనిలో 350 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను తనిఖీ చేసి పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు.

## అధికారుల పనితీరుపై కేంద్ర మంత్రి కన్నెర




కరీంనగర్,ప్రభాతవార్త: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల్లో గడువు ముగిసినా పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దిశ సమావేశం నిర్వహించారు.

- ప్రజలను ఏళ్ల తరబడి ఇబ్బందికి గురి చేస్తుంటే ఏం చేస్తున్నారు?
- కాంట్రాక్టర్లంతా సిండికేట్ అయి తమాషా చేస్తున్నారు
- ఆ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి
- నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండిస్మార్ట్ సిటీ పనులపై ప్రజలకు స్పష్టత ఇవ్వండి
- మీరు యూసీలిస్తే.. మిగిలిన నిధులు మంజూరు చేస్తాం
- రోడ్డు పెండింగ్ పనులు పూర్తి చేశాకే - కొత్త వాటిని మంజూరు చేస్తాం
- సర్కారీ ఆసుపత్రుల దుస్థితి ఇక మారదా?
- కేంద్రం నిధులిస్తుంటే... కాటన్, మందులు, ఎక్స్ రే లేదని రోగులను బయటకు పంపిస్తారా?
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో గోల్ మాల్ జరుగుతుంటే పట్టించుకోరా?
- ఇకపై సర్కారీ ఆసుపత్రుల రుపురేఖలు మార్చాల్సిందే
- 'దిశ' సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

3లో...

# 350 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు పూర్తి చేయాలి





మొదటి పేజీ తురువాయి..

గోదావరిఖనిలో 350 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను తనిఖీ చేసి పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ దశలో ఉన్న పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం ప్రకారం సకాలంలో పూర్తి చేసి ప్రజలకు 10 నెలలో అందుబాటులోకి నూతన ఆసుపత్రి భవనాన్ని తీసుకు రావాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, డెంటల్, ఎఆర్‌టి సెంటర్, న్యూ బ్లాక్‌లను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి సిబ్బంది విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు నిర్వహించే వివిధ పరీక్షల ఫలితాలు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టిఫా స్కానింగ్ సేవలు గర్భిణీ మహిళలు విస్తృంగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని పేషంట్లతో మాట్లాడి వారికి ఏ విధమైన సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామగుండం తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓటర్ జాబితాలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులు, ధరణి దరఖాస్తుల వివరాలను తెలుసుకొని పెండింగ్‌లో ఉంచకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆర్ఎంఓ అప్పారావు, డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# భూ రికార్డుల్లో అధికారులు తప్పులు చేస్తే.. ఉద్యోగం ఉష్ కాకీ

మొదటి పేజీ తురువాయి..

రేపు కొద్ది రోజుల్లో రానున్న భూ భారతి చట్టంలో ప్రభుత్వం అత్యంత కఠినమైన నిబంధనలను పెట్టినట్లు తెలుస్తుంది. భూ రికార్డులలో రెవెన్యూ అధికారులు, కింది స్థాయి సిబ్బంది ఏ చిన్న తప్పిదాలకు పాల్పడిన వారి ఉద్యోగాలు ఉష్ కాకేనని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు. కొంత మంది రెవెన్యూ యం త్రాంగం అవినీతికి పాల్పడడం ప్రభుత్వంలోని పెద్దల మాటలను వినడం, వారి బెదిరింపులకు లొంగడం వల్ల ఇతర అనేక కారణాలతో పలువురు రెవెన్యూ ఉన్నతాధికారులు గతంలో భూ రికార్డులను సవరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో భూ వివాదాలు పెరిగిపోయాయని అధికారులు వెల్లడించారు. కొత్త భూ భారతి చట్టం అమల్లోకి వస్తే, వాటికి పూర్తి చట్టబద్దత, పూర్తి పారదర్శకత ఏర్పడి, అక్రమాలకు తావులేకుండా చెక్ పడనుంది. దీనితో రెవెనూ య ఉద్యోగుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొంత మేరకు వ్యతిరేకత వస్తున్నప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తగ్గేదేలే.. అంటూ ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. భూముల వివరాలను రికార్డుల్లో తప్పుగా నమోదు చేస్తే, సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. ఏ అధికారి స్థాయిలో తప్పు జరిగితే ఆ సంబంధిత అధికారిపైననే చర్యలు తీసుకోవడంతో పాటు, ఆయనను ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించనుంది. ఇందుకు రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులు, ఇతర గ్రూప్-1, గ్రూప్-2 అధికారులు కూడా అతీతులు కాదని, చర్యలు తీసుకోవడ జరుగుతుందని, రాష్ట్ర సచివాలయ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**గ్రామానికో.. అధికారి.. :** రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం విఆర్‌వోలు అవినీతికి పాల్పడుతున్నారని, ఆ వ్యస్థను రద్దు చేయడంతో, విఆర్‌వోలను, విఆర్‌ఏలను ఇతర శాఖల్లోకి పంపి, వారిని విలీనం చేయడంలో అప్పటి ప్రభుత్వం అష్టకష్టాల పాలైంది. దానికి రెండు సంవత్సర కాలంపట్టింది. విఆర్‌ఏ వ్యవస్థను సైతం రద్దు చేసి, ఇతర శాఖల్లో సర్దుబాటు చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలకు వారికి ఉన్న భూములకు చట్టబద్దత కల్పిస్తూ, అంతకు మించిన భద్రతను కట్టుదిట్టంగా శాస్త్రీయ టెక్నాలజీలో పొందుపరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి విఆర్‌వో, విఆర్‌ఏలను గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థను పున:రుద్ధరించాలని బలమైన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే గ్రామానికో అధికారిని నియమించనుంది. దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా 11వేల మంది పై చిలుకు గ్రామస్థాయి అధికారులను తీసుకోబోతున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. గతంలో విఆర్‌వోలుగా, విఆర్‌ఏలుగా పనిచేసి, అనుభవం ఉన్నటువంటి వారిని గ్రామస్థాయి అధికారులుగా తీసుకోనున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన సిసిఎల్‌ఏ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఇప్పటికే ప్రభుత్వ పరంగా అధికారిక సర్క్యులర్ జారీ చేసారు. వివిధ శాఖలలో ఇప్పటికే పనిచేస్తున్న నాటి విఆర్‌వో, విఆర్‌ఏలను తిరిగి సొంత గూటికి తీసుకోవడానికి వారితో కసరత్తులు ప్రారంభించినట్లు అధికారులు తెలుపుతున్నారు. 11వేల ఉద్యోగులలో సగం మందిని గతంలో పనిచేసిన విఆర్‌వోలను, విఆర్‌ఏలను తీసుకోవాలని, మిగతా సగం మందిని డైరెక్ట్‌గా రిక్రూట్‌మెంట్‌గా నియమించాలని రాష్ట్ర సర్కారు సమలోచనలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. సంక్రాంతి పండుగ కల్ల దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ధిశమైన ప్రకటన చేయనున్నట్లు రెవెన్యూ శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.



# వేతనాలకు ఎదురుచూపులు

మొదటి పేజీ తురువాయి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశుసంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలి తో అలమటిస్తున్నారు. ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయక పోవడంతో కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు. 1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు పారామెడిక్,సహాయకులు, డ్రైవర్ లు సేవలు అందిస్తుండగా సిబ్బందికి గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తున్న ప్రజల నుండి అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి నిధులు





అందక సిబ్బంది వేతనాలు మాత్రం అందడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చి 1962 మూగజీవాల సేవల ను పటిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలోమెరుపు సమ్మె కు పిలుపునివ్వడం తో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్న సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని సిబ్బంది కోరారు.నిధులు విడుదల చేయక పోతే మెరుపు సమ్మెకు వెళ్తాం: 1962 వైద్యులు మాళవిక పారావేట్ పాల్‌ప్రభుత్వం 1962 సంచార పశు వైద్య సేవలకు 18 నెలలు గా నిధులు విడుదల చేయలేదని, పథకం ప్రారంభం నుండి ఇప్పటివరకు సిబ్బందికి ఇంక్రిమెంట్లను ప్రకటించలేదని తక్షణమే నిధులు విడుదల చేసి జీతాల పెంపు చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది మెరుపు సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దైవ కుమారుడు, పాపుల రక్షకుడే ఏసుక్రీస్తు

మొదటి పేజీ తురువాయి..

ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రీస్మస్ పండుగ జరుపుకుని,ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీసస్ జన్మించి రెండువేల పైచిలుకు సంవత్సరాలుగా కరుణామయుడుగా, దయామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలను అందకుంటున్నారు. క్రీస్తు జన్మించే కాలం నాటికి రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభ ఉన్నారో లెక్కించారు. సులభంగా లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవ్వరి గ్రామాలకు వారు వెళ్ళి డిసెంబర్ 25లోగా చేరుకోవాలని ఆజ్ఞాపిస్తాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరితో జోసఫ్‌కు పెండ్లి కుదురుతుంది.ఒక రోజున మేరికి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కన్పించి ' ఓ మేరీ ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగా గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు..అంతే కాదు నీకు పుట్టె బిడ్డకు ఏసు అని పేరుపెట్టాలని అతడు దేవుని కుమారుడు అని తెలియచేస్తుంది. దేవదూత చెప్పిన విధంగానే మేరీ గర్భం దాల్చింది.ఈ విషయం తెలిసిన జోసఫ్ ఆమెను వివాహం చేసుకో రాదని నిర్ణయించు కుంటాడు. ఐతే అదేరోజు రాత్రి కలలో దేవదూత కనపడి 'మేరీని నీవు విడిచిపెట్టోద్దు, ఆమే భగవంతుని వరంతో గర్భవతి అయింది.ఆమేకు పుట్టె కుమారుడు దేవుని కుమారుడు.తనను నమ్మిన ప్రజలందరిని వాళ్ళ పాపాల నుండి రక్షిస్తాడు' అని పలికింది.జోసఫ్ దైవాజ్ఞను అనుసరించి మేరీని ప్రేమతో ఆదరించారు.ఇక రాజాజ్ఞ ప్రకారం జోసఫ్,మేరీలు తమ స్వగ్రామమైన బెత్లేహేమ్‌కు బయలుదేరుతారు. అయితే వారక్కడికి చేరుకునే సరికి ఉండటానికి వసతి దొరుకలేదు. చివరకు ఓసత్రం యజమాని తన పశువుల పాకలో ఆశ్రయం కల్పించాడు. అక్కడే సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తుకు మేరీమాత జన్మనించింది. ఆరాత్రి ఆ ఊరిపక్క పొలాల్లో కొంతమంది తమ గొర్రె మందలకు కాపల కాస్తున్నారు. ఆ సమయంలో ఆకాశం నుండి ఒక దేవదూత వారి ముందుకు దిగి వచ్చాడు. ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసరించడంతో గొర్రెల కాపర్లు భయపడ్డారు.' మీరు భయపడకుడి ఒక సంతోకరమైన వార్తను తెలియచేయడానికి ఇక్కడకు వచ్చాను..ఈ రోజు బెత్తేహేమ్‌లోని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు.ఆయనే మీ ప్రభువు..ఒక పసికందు గుడ్డల్లో చుట్టి,పశువుల తొట్టిలో అమ్మ పొత్తిల్లలో పడుకొని ఉంటాడని,ఇవే మీకు అనవాళ్ళని,అతడే..అతడే సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు అని చెప్పారు. గొర్రెల కాపరులతో ఈ విషయం గురించి చెపుతుండగానే అ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది.అలా అక్కడకు చేరుకున్న దేవదూతలు దేవుని స్తుతిస్తూ గీతాలు పాడి మాయమయ్యారు. గొర్రెల కాపరులు హుటాహుటినా దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు.అక్కడ పశువుల తొట్టిలో పడుకుని ఉన్న శిశువుతోపాటు మేరీ,జోసఫ్‌లను చూశారు.దేవదూత తమకు చెప్పిన విషయాన్ని వారు అందరికి తెలియచేశారు.అలా రెండువేల పైచిలుకు సంవత్సరాల కిందట డిసెంబర్ 24న అర్ధరాత్రి 12గంటల తరువాత జీసస్ జన్మించాడు.అందుకే డిసెంబర్ 25న ఏసుక్రీస్తు జన్మిధినంను పురష్కరించుకి ప్రతియేట క్రీస్మస్ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు అనందంగా జరుపుకుంటారు.

## హుజురాబాద్ పట్టణంలో...

సాయి రూప గార్డెన్ లో మంగళవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మాట్లాడుతూ... క్రీస్తు బోధనలను అందరూ పాటించాలని అన్నారు. అన్ని మతాలను సమానమైన దృష్టితో గత సీఎం చూసే వారని, అదే విధంగా కొత్త ప్రభుత్వం కూడా ఆ పద్ధతిని అనుసరించడం సంతోషకరమని అన్నారు. కాగా వారికి కానుకలు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. తహశీల్దార్ కే. కనకయ్య మాట్లాడుతూ... మంచిని బోధించే ఏసుక్రీస్తు బోధనలను అందరూ పాటించాలని, ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తుందని అన్నారు. క్రిస్మస్ పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలను ఆయన చూపిన మార్గాన్ని వివరించారు. ఆయన ప్రజలకు ఇచ్చిన శాంతి సందేశాన్ని పలువురు పాస్టర్లు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. శాంతి సందేశాన్ని సబికులకు వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రైస్తవులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్, ఆర్ఐ రంజిత్ కుమార్, శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల పనితీరుపై కేంద్ర మంత్రి కన్నెర్ర

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా రెండున్నర గంటలపాటు వాడివేడిగా సమావేశం జరిగింది. వివిధ శాఖలపై కేంద్ర మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. ఆయా శాఖల లోటుపాట్లపై చర్చించారు. అధికారుల నిర్లక్ష్యంపై ఎప్పటికప్పుడు చురకలు వేశారు. ఈ సందర్భంగా ఏయే శాఖలపై కేంద్ర మంత్రి ఏమన్నారంటే.... ప్రభుత్వ విభాగాలకు సంబంధించి ఏ శాఖలో చూసినా కేంద్ర నిధుల సపోర్ట్ చాలా ఎక్కువగా ఉంది. దీన్ని ఎవరూ కాదనలేని నిజం. గ్రామీణ వ్యవస్థకు మూలాధారమైన ఎన్నో కార్యక్రమాలకు సెంట్రల్ ఫండ్ ప్రాణం పోస్తుంది. పట్టణ ప్రాంతాల్లోని ప్రగతి పనులకు కూడా కేంద్రం ఇచ్చే పైసలే అండగా నిలుస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇక్కడున్న చాలా శాఖల మునుగడకు కేంద్రం నిధులు ఆధారమవుతున్నాయి. ప్రభుత్వ అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కళ్లుగా భావించాలి. కానీ కొందరు అధికారులు ఒంటి కన్నుతో చూస్తూ కేంద్ర పథకాల అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇది బాధాకరం. అధికారులు, పాలకులు ఏదో మంచి చేస్తారనే భావనతో ప్రజలు ఎదురు చూస్తున్నారు. వాళ్లకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి. ఏ అధికారికైనా.. మీకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు సమానమనే భావన ఉండాలి. ఇకపై చూస్తూ ఊరుకోబోమని సిండికేట్ గా మారి గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సీ కింద నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలని కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్య, వైద్య శాఖలకు నిధులిస్తున్నా, ప్రభుత్వ ఆసుపత్రులకు పైసలిస్తున్నా... వాటి పనితీరు మెరుగుపర్చుకోకపోవడంపైనా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల, వేల కోట్ల నిధులిస్తున్నా ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాటన్ లేదంటారు. మందుల్లేవంటారు. ఎక్స్ రే మిషన్ కరాబైందంటారు? దశాబ్దాలు మారినా సర్కార్ ఆసుపత్రుల తీరు మారదా? పేదలకు రోగమొస్తే ఏకైక దిక్కు ప్రభుత్వ ఆసుపత్రులే కదా.. వీటి తీరు మారకపోతే వాళ్ల ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనా?. రోజూ పత్రికల్లో వార్తలొచ్చినా మీరు చలించరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారాల్సిందేనని, లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవని హెచ్చరికలు పంపారు. నేషనల్ హెల్త్ మిషన్ నియామకాల్లోనూ భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. మోదీ ప్రభుత్వం అర్హులందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తూ.. కట్టెల పొయ్యి బాధ లేకుండా చేస్తుంటే... వందలాది మంది పిల్లలు చదువుకునే పాఠశాలల్లో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ వారి ఆనారోగ్యాలను దెబ్బతీయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇకపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ప్రయోగాత్మకంగా గ్యాస్ స్టవ్ పై మధ్యాహ్న భోజనం వండిపెట్టాలని ఆదేశించారు. అంతిమంగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరాలి. మనపైన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వాటిని మనం నెరవేర్చకుంటే మనం ఉండి.. ఏం లాభం.! నా వరకు మాత్రం నేనెప్పుడూ ప్రజల పక్షమే.. నేనెప్పుడూ ఒక లీడర్ లాగా ఫీల్ కాను. నేను కామన్ మ్యాన్ ని. ఇక్కడ గల్లీలో ఉన్నా ..అక్కడ ఢిల్లీలో ఉన్నా నా పార్లమెంట్ ప్రజల ప్రయోజనాలే నాకు ముఖ్యం. మొదట ఎంపీగా ప్రజలు అవకాశం ఇస్తే అటు ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంత సేవ చేయాలో అంత సేవ చేశాను. అందుకే మళ్ళీ ఇదే ప్రజలు ఇప్పుడు కేంద్ర మంత్రి హోదాలో నాకు అవకాశం ఇచ్చారు. ఈసారి మరిన్ని నిధులు తీసుకొచ్చి నా పార్లమంట్ నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నా.కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ కింద రూ.398 కోట్లు మంజూరు చేసినా పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయి? యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఎందుకు సమర్పించలేదు? మీరు యూసీ సమర్పించకపోవడంవల్లే కేంద్రం మిగిలిన నిధులు మంజూరు చేయడం లేదు. మీరు ఎంత తొందరగా యూసీ సమర్పిస్తే... అంత తొందరగా మిగిలిన రూ.70 కోట్ల నిధులను మంజూరు చేయిస్తా. అట్లాగే అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనుల్లో ఏది స్మార్ట్ సిటీ నిధులతో చేస్తున్నారో, ఏది నియోజకవర్గ అభివృద్ధి నిధి(సీడీఎఫ్) కింద చేస్తున్నారో ప్రజల్లో గందరగోళం నెలకొంది. మంగళ్ వాడలో నిర్మిస్తున్న రోడ్డును మధ్యలో ఆపేశారు. ఇదేందంటే ఒకరేమో స్మార్ట్ సిటీ నిధులన్నారు. ఇంకొకరేమో సీడీఎఫ్ నిధులు విడుదల కాలేదన్నారు.ఇది కరెక్ట్ కాదు... స్మార్ట్ సిటీ నిధులతో ఏయే పనులు చేపడుతున్నారు? సీడీఎఫ్ నిధులతో ఏ పనులు చేపడుతున్నారో పూర్తిస్థాయిలో వివరాలు ఇవ్వండి. అట్లాగే నగరంలో చేపట్టిన రోడ్లు చాలా వరకు మధ్యలోనే ఆగిపోయాయి. కాబట్టి ఇకపై కొత్తగా రోడ్ల నిర్మాణాలను మంజూరు చేయకండి. పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులన్నీ పూర్తయిన తరువాతే కొత్త రోడ్లను మంజూరు చేయండి. కొత్త రోడ్లు, పనులకు సంబంధించి అవసరమైతే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.వైద్యశాఖపై....కరీంనగర్ జిల్లాకు సంబంధించి నేషనల్ హెల్త్ మిషన్ (విబీలీ) ద్వారా 202223 ఆర్థిక సంవత్సరానికి రూ.7 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరంలో 5.29 కోట్లు ఖర్చు చేశామన్నారు? ఆ నిధులను దేనికి ఖర్చు పెట్టారు ? ఆ వివరాలు ఎందుకు ఇవ్వలేదు? కేంద్రం నుంచి అందే ప్రతి పైసాకు పక్కా లెక్క ఉండాల్సిందే. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడా చూసినా, ఏ పత్రికల్లో చూసినా కాటన్ లేదు, మందుల్లేవు, సూదుల్లేవు, ఎక్స్ రే మిషన్ పాడైంది... రోగులు అల్లాడుతున్నారని రోజూ వార్తలు వస్తున్నా మీరు చలించరా? దశాబ్దాల తరబడి వార్తలొస్తున్నా పట్టించుకోరా? గతంలో జిల్లా ఆసుపత్రి నిధుల గోల్మాల్ విషయంలో చాలా ఆ మళ్లీ దిశ్ఞ సమావేశం నిర్వహించే నాటికి ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారిపోవాలి? కాటన్ లేదని, మందుల్లేవని, ఎక్స్ రే మిషన్ లేదనే ఫిర్యాదులు రావొద్దు. అవసరమైతే కొత్త ఎక్స్ రే మిషన్ ను కరీంనగర్ ఆసుపత్రికి అందిస్తా... అట్లాగే టీ హబ్ లో నిర్వహించే ల్యాబ్ పరీక్షల నిధులన్నీ కేంద్రానివే. కానీ టీ హబ్ బోర్డుపై మాత్రం ప్రధాని ఫోటో ఉంచరు? ఇదేం పద్దతి? అధికారుల పద్దతి మారాలి. ఇకపై టీ హబ్ లపై ప్రధాని ఫోటో తప్పనిసరిగా ఉండాల్సిందే. టీబీ రోగులకు 2022 ఏడాదిలో దాదాపు 42 లక్షల 86వేలు మనం అందించాం. ఈ ఏడాది లో ఇప్పటివరకు 23 లక్షల 59 వేలు ఇచ్చాం. కనీసం ఆ బాధితులకు ఇది కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న డబ్బులని తెలుసా.. తెలియదా, కనీసం వారికైనా చెప్పండి ఇది సెంట్రల్ ఫండ్ .. మోదీ గారు ఇస్తున్నారని..ఎలాగూ మీరు ప్రధానమంత్రి మోదీ గారి ఫోటోలు ఎక్కడా కనిపించనియ్యరు.ఙీఙీఙీ (రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం)... పాఠశాల విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులను తెలుసుకోవడానికి ఉన్న టీంలు పనిచేస్తున్నాయా? ఇవన్నీ కేంద్ర నిధులతో నడిచేవే. వీళ్లు సీరియస్ గా పనిచేస్తలేరు. కేంద్ర నిధులు సక్రమంగా ఖర్చయ్యేలా బాధ్యతతో పనిచేయండి..మధ్యాహ్న భోజన పథకం (లీ.దీ దీత్రీనితిలి)లో గుడ్లు ఇవ్వడం లేదని నిత్యం వార్తలొస్తున్నాయి. దీనిపై రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించండి. 15 నుండి 20 రోజుల్లో పూర్తిస్థాయిలో దీనిని అమలు చేసి తీరాల్సిందే...సమగ్ర శిక్షా అభియాన్(ఙిఙీతి) కార్యక్రమాలకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా... ఆశించిన ఫలితాలు రావడం లేదు. సర్కారీ బడుల్లో చదివే పిల్లలకు రవాణా ఖర్చులు ఇస్తున్నాం. కానీ ప్రజలకు వాటి గురించి అవగాహన కల్పించరు. అసలు పిల్లలకు రవాణా పైసలిస్తున్నారా? ఇస్తే ఆ వివరాలు వెంటనే పంపండి... పీఎం శ్రీ ( ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో 13, సిరిసిల్ల జిల్లాలో 11 స్కూల్స్ ఎంపిక చేసి రూ.52 లక్షలు విడుదల చేసినం. వాటిని దేనికి ఖర్చు చేశారు? ఒకవేళ ఖర్చు చేయకుంటే వేటి కోసం ఖర్చు చేస్తారో రిపోర్ట్ నాకు ఇవ్వండి. పీఎం శ్రీ పథకం కింద ప్రతి ఏడాదికి 40 లక్షల రూపాయిల చొప్పున నిధులు ఐదేళ్లపాటు అందుతాయి. ఈ నిధులను పక్కాగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వాడితే బాగుంటుంది. ఆ నిధులను సక్రమంగా ఖర్చు చేస్తే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోతాయనే సంగతిని గుర్తుంచుకోండి.. ఈ నిధులు వేరే వాటికి డైవర్ట్ కాకుండా కలెక్టర్లు బాధ్యత వహించాలి.రోడ్లు వంతెనలు పీఎంజీఎస్ వై(ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ) పథకంలో భాగంగా సిరిసిల్ల జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో 12 రోడ్ల (80కి.మీలు) నిర్మాణం కోసం రూ.46 కోట్లు మంజూరు చేసినం. ఇందులో ఒకటే వర్క్ పూర్తయింది. మిగిలినవి ఎందుకు పూర్తి చేయలేకపోయారు? అసలు ఎన్ని నెలల్లో పూర్తి చేయాలి? కరీంనగర్ లో కూడా అదే పరిస్థితి. అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత గడువులోగా ఎందుకు పూర్తి చేయడంలేదు. అట్లాగే కరీంనగర్ పార్లమెంట్ కు సంబంధించి 202122 సంవత్సరానికి 150 కి.మీల మేరకు 219 కోట్లతో 16 రోడ్లు శాంక్షన్ చేయించిన. ఇందులో ఒకటి రెండు తప్ప 18 నెలల గడువు తీరినా ఎక్కడా ప్రోగ్రెస్ లేదు. కారణమేంది? 202223కి సంబంధించి 107 కోట్లతో 4 రోడ్లు (57కి.మీలు) శాంక్షన్ చేయించిన. వాటి ప్రోగ్రెస్ కూడా పెద్దగా లేదు... ఎందుకు ఆలస్యమైతోంది? ఏళ్ల తరబడి ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకోకుంటే ఎట్లా? ఆర్ అండ్ బి ఎస్ఈ గారు...అసలు మీరేం చేస్తున్నారు? దీనికి మీరు సమాధానం చెప్పండి. తీగలగుట్టపల్లిలో సేత బంధు పథకం కింద పూర్తిగా కేంద్రం నిధులతో (రూ.154 కోట్లు) ఙివీతీ శాంక్షన్ చేయించిన. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపించి నిధులు తీసుకొచ్చాను. అట్లాగే దివ్యాంగులకు ఆసరాగా ఉండేందుకు పరికరాలు అందించేందుకు అమలు చేస్తున్న సుగమ్య భారత్ అభియాన్ మంచి ఫలితాలిస్తోంది. వందలాది మంది దివ్యాంగులకు కరీంనగర్ లో ఇచ్చినం. సిరిసిల్ల జిల్లాలో కూడా గతంలో ఇచ్చాం. ఈ విషయంలో అధికారులను అభినందిస్తున్నా. అయితే ప్రజావాణీతోసహా ఎక్కడ చూసినా ఇంకా దివ్యాంగులు లైన్లో నిలబడి పరికరాల కోసం విజ...ప్తులిస్తుండటం చూస్తున్నా. నా వద్దకు కూడా చాలా మంది వస్తున్నారు. అందుకే ఈ రెండు జిల్లాల్లో ఇంకా ఎంత మంది దివ్యాంగులున్నారు. ఏయే పరికరాలు కావాలి? ఎంత ఖర్చవుతుందనే అంశంపై పూర్తి వివరాలు నాకు పంపండి. అందరికీ పరికరాలిద్దాం. అవసరమైతే ఎంపీ లాడ్స్ నిధులను వినియోగిద్దాం... సిరిసిల్ల జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ మరీ ఘోరం. ఈడ కేవలం 693 ఇళ్లలోని వారు మాత్రమే వంద రోజులు పనిని అందుకున్నారు. 90 వేలకు పైగా జాబ్ కార్డులుంటే చాలా తక్కువ మందికి పని కల్పిస్తున్నారు. అట్లాగే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వేతనం కూడా తక్కువ వస్తోంది. వీటిపై సీరియస్ గా దృష్టి సారించండి. కచ్చితంగా వంద రోజుల పని కల్పిస్తే... ఆ కుటుంబాల్లోని పిల్లలకు ఉన్నతి ఉన్నత్తి కార్యక్రమం ద్వారా ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇస్తాము అవసరమైతే ప్లేస్మెంట్ ఇస్తాం కదా.. తద్వారా ఆ కుటుంబమంతా బాగుపడుతుంది కదా... విషయం తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? అంతిమంగా నా పార్లమెంట్ పరిధిలోని యువత ప్రతి ఒక్కరికీ వారి వారి అర్హతలకు తగినట్లుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యం. దయచేసి సహకరించాలని కోరుతున్నా. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విషయంలో మరి ఎందుకు నిధులను పక్కాగా వినియోగించలేకపోతున్నారు. ఇక్కడ అధికారులు కూడా ఉన్నారు. నాకున్న ఫీడ్ బ్యాక్ ప్రకారం ఎంపీ నిధులు అనేసరికి కొంచెం కావాలని ఆలస్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీని మీద నాకు క్లారిటీ ఇవ్వాలి. రెండు జిల్లాల్లో ఎంపీ నిధులతో చేపట్టిన పనుల పురోగతి ఏమిటి? గడువులోగా పనులెందుకు పూర్తి చేయలేకపోయారు.ఏయే చర్యలు తీసుకున్నారో తక్షణమే పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వండి...

## నేరాలు-దారుణాలు

### అటవీ భూమిని సాగు చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**అక్రమంగా సాగు చేసిన వ్యక్తి**
**ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు**
**ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**చందుర్తి డిసెంబర్ 24 ప్రభాతవార్త :**



చందుర్తి మండలం సనుగుల అటవీ ప్రాంతంలో అక్రమంగా భూమిని సాగు చేస్తుండగా అటవీ శాఖ అధికారులు ట్రాక్టర్ ను పట్టుకొని చందుర్తి పోలీస్ స్టేషన్ కు మంగళవారం తరలించారు. అటవీ శాఖ అధికారుల కథనం ప్రకారం చందుర్తి మండలంల సను సుల గ్రామానికి చెందిన పిట్టల లచ్చయ్య గతంలోని అటవీ భూమిని చదును చేసుకుని పత్తి సాగు చేస్తున్నాడు.అటవీ భూమిని సాగు చేస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించినప్పటికీ వినకుండా పత్తి పంటను తీసివేసి పొలం సాగు చేసేందుకు కేజీవీల్ ట్రాక్టర్ దున్నుతుండగా సనుగుల బీట్ ఆఫీసర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, అటవీ భూమిని అక్రమంగా సాగు చేస్తున్న పిట్టల లచ్చయ్యతో పాటు ట్రాక్టర్ డ్రైవర్ ముచ్చర్ల ఎల్లయ్య పై కేసు నమోదు చేసినట్లు వేములవాడ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఖలీయుద్దీన్ తెలిపారు. ఈ దాడుల్లో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అబ్దుల్ హుస్సేన్, అన్వర్ హుస్సేన్, బీట్ అధికారులు బాలకృష్ణ, సుదర్శన్ బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

**చందుర్తి డిసెంబర్ 24 ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మల్యాల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా మంగళవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు, పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు, అనంతరం విద్యా ర్థులు సంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, శోభ, సోని, మానస శిరీష ఆదిత్య విద్యార్థులు పాల్గొన్నారు.

### అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**కోనరావుపేట, ప్రభాతవార్త.**

కోనరావుపేట మండలం బాపుసాయిపేట మూలవాగు నుంచి అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బాపుసాయిపేట గ్రామ శివారులోని మూలవాగు నుంచి ప్రాజెక్ట్ పనుల కోసం అధికారులు ఇసుక పర్మిషన్ ఇవ్వగా, కాంట్రాక్టర్ అనుమతుల పేరుతో ఇసుక దందా కొనసాగిస్తున్నారు. కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనుల కోసం ఇసుకను తరలించాల్సి ఉండగా, కాంట్రాక్టర్ చందుర్తి, రుద్రంగి, వేములవాడ తదితర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు ఇసుకను తరలించాల్సి ఉండగా, ఉదయం 6గంటలకు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. మంగళవారం ఉదయం పర్మిషన్ ఇచ్చిన సమయానికంటే ముందే టిప్పర్లతో ఇసుకను తరలిస్తుండగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి పట్టుకొని స్టేషన్కు తరలించి టిప్పర్లను సీజ్ చేశారు.

# ఎల్-6కెనాల్‌ను పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలి

**- పోతారం గ్రామంలోని సోలార్ కంపెనీ వద్ద రైతుల ఆందోళన**

మంథని - ప్రభాతవార్త



హైకోర్టు తీర్పును అనుసరించి ఎల్-6 కాలువను పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మంథని మండలం పోతారం గ్రామంలోని సోలార్ కంపెనీ ముందు రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్పి కాలువ నుండి వచ్చే ఎల్-6 కెనాల్‌ను సోలార్ కంపెనీ వారు కబ్జాచేశారని దీనితో రైతులకు సాగునీరుఅందక గత పది సంవత్సరాల నుండి రైతులు పంటలను పండించుకోలేక పోతున్నారని దీనితో తాము అన్నివిధాలుగా నష్టపోయామని వారు పేర్కొన్నారు. సోలార్ కంపెనీ వారు కాలువను కబ్జాచేసి చిన్న పైపులైనువేసి రైతులకు సాగునీరు అందకుండా చేస్తున్నారని ఈవిషయంపైన తాము అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదన్నారు. చివరకు న్యాయం కోసం తాము హైకోర్టును ఆశ్రయించామని హైకోర్టు రైతులకు న్యాయం చేయాలని అదేవిధంగా రైతులకు గతంలోలాగా కాలువనీరు పునరుద్ధరించాలని ఆదేశాలు ఇచ్చినను అదికారులు కంపెనీ నిర్వాహకులు పట్టించుకోవట లేదన్నారు. దీనితో కాలువకింద ఉన్న సాగుభూమి పంటనీరు అందక పంటలు పండించుకోలేని పరిస్థితిలో ఉన్నామని వారు పేర్కొన్నారు. ఆందోళనలలో పాల్గొన్న ఓ యువరైతు పురుగుల మందుదు డబ్బాను పట్టుకుని తాగే ప్రయత్నం చేయగా పోలీసులు అతనిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని యువరైతుకు కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు. ఈవిషయంపైన అక్కడికి వచ్చిన ఎమ్మెస్సై మల్లయ్య ఎస్ఆర్ఎస్పి డిఈ రాజేందర్ ఫోన్‌చేసి విషయం వివరించగా తాము హైకోర్టు ఆదేశాల మేరకు కంపెనీ వారికి నోటీసులు అందించామని తెలిపారు. సోలార్ కంపెనీ ఇంఛార్జీ చంద్రశేఖర్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం 20రోజుల్లో కాలువను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైతులు బుద్దార్థి సత్తయ్య, శ్రీనివాస్, కోరవేన మల్లేశ్‌తో పాటు మహిళా రైతులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## గ్రామపంచాయితీ కార్మికుల టోకెన్ సమ్మెను విజయవంతం చేయండి

**- ఎంపిడివోకు నోటీసు అందించిన సిఐటియు నాయకులు**

మంథని - ప్రభాతవార్త



గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి వేతాలు పెంచాలని జివో 51ని సవరించాలని పలుడిమాండ్లతో ఈనెల 27,28వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులు టోకెన్ సమ్మెచేయనున్నట్లు జిపి కార్మికుల పక్షాన మంగళవారం మంథని ఎంపిడివోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని అదేవిధంగా మల్టీ పర్పస్ విదానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్‌కలెక్టర్లకు స్పెషల్‌స్టేటస్ ఇవ్వాలని, కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలని పలు సమస్యలపైన కార్మికులు ఈనెల 27,28వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మె చేపట్టనున్నారని ఆయన అన్నారు. దీనిలోభాగంగా మంథని మండలంలోని గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న పంచాయితీ సిబ్బంది అందరు సమ్మెలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంథని లింగయ్య, ఇరుగురాల ప్రసాద్, బొద్దుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు నిత్యావసర వస్తువులు పంపిణి

మంథనిరూరల్‌ప్రభాతవార్త




మంథని మండలంలోని పాస్టర్లకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మంగళవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో అనుగ్రహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రేమను చూపుతూ ఇతరులకు సహాయం చేసేవారిగా ఉండాలన్నారు. యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవని, పాస్టర్లు సమాజంలో శాంతి స్థాపనకు ప్రార్థనలు చేయాలని కోరారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేష్, పాస్టర్లు బిజీమెన్, సత్యేద్రి, మార్క్, సమూయేలు, అజ్మీరా దయరాజు, రాజేష్ సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అంది రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యవసర వస్తువులు వితరణ

మంథనిరూరల్‌ప్రభాతవార్త



మంథని పట్టణంలోని గౌడ్స్ వీధికి చెందిన అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మాచిడి రాజయ్య గౌడ్ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందగా పెండ్యాల రామ్ కుమార్ (ప్రజా క్రాంతి రిపోర్టర్) అతని స్నేహితుడు కలసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం, పది రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. మానవత దృక్పథంతో ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడగోని రాజమౌళి గౌడ్, మాచిడి సత్యనారాయణ గౌడ్, పలువురు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం సందర్భంగా వాల్మీకి ఆవాసానికి చేయూత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సేవాభారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసానికి పట్టణంలోని బచ్ పన్ స్కూల్ యాజమాన్యం ఆర్థిక సాయం అందించారు.డిసెంబర్ 23 రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో రైతు మేళ కార్యక్రమం ఏర్పాటు చేశారు.రైతుల వేషధారణలో విద్యార్థులు కూరగాయలు విక్రయించారు. ఈ కార్యక్రమం ద్వారా రు.11,346 డబ్బు సమకూరింది. కాగా ఆ మొత్తాన్ని వాల్మీకి ఆవాసానికి సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్ పన్ స్కూల్ కరస్పాండెంట్ వెల్మ నవీన్ రెడ్డి, సమతా రెడ్డి,రాణి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 28 న జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలో నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.

## సత్యసాయి అభయహస్తం సభ్యుల ఆర్థిక సహాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామానికి చెందిన ఎడెల్లి గంగారం ఇంటికి షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా మంటల్లో కాలిపోగా కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ తమ వంతు సహాయంగా మంగళవారం రోజున సత్యసాయి అభయహస్తం జగిత్యాల చెందిన సభ్యులు 12 వేల రూపాయలకు సంబంధించిన నిత్యవసర సరుకులు వంట సామాగ్రి బట్టలు కొంత నగదును తక్షణ సహాయంగా అందించడం జరిగింది

## ఫిబ్రవరి మొదటివారంలో మంథనిలో సామూహిక గీతాపారాయణం

**- పాల్గొననున్న గీతా ప్రచారక జాతీయ చైర్మన్ గంగాధరశాస్త్రి**

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలో గత 575రోజుల నుండి నిరంతరంగా ఇంటింటికి భగవద్గీత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దీనిలో భాగంగా ఫిబ్రవరి మొదటివారంలో మంథనిలో శివకిరణ్ గార్డెన్స్‌లో సామూహిక గీతాపారాయణం నిర్వహించే కార్యక్రమానికి జాతీయ గీతా ప్రచారక చైర్మన్ ఎల్.ఏ గంగాధర శాస్త్రి ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని సనాతన ధర్మ గీతా ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి మేడగోని రాజమౌళిగౌడ్ తెలిపారు. మంగళవారం మంథని నుండి సనాతన దర్మ గీతా ప్రచార సమితి అధ్యక్షులు మంథని శ్రీనివాస్, కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షుడు రాజేశం, సలహాదారు నారాయణ బృందం హైదరాబాద్‌లో గంగాధర శాస్త్రి కార్యాలయంలో కలసి మంథనిలో జరుగుతున్న ఇంటింటి భగవద్గీత కార్యక్రమాన్ని వివరించి సామూహిక గీతాపారాయణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో త్వరలో పెద్దఎత్తున నిర్వహించే ఇంటింటి గీతాజ్యోతి సామూహిక పఠన కార్యక్రమానికి ఆహ్వానించామని ఈ కార్యక్రమానికి స్వామీజీలు, పీఠాధిపతులు హాజరవుతారని ఆయన తెలిపారు. సామూహిక గీతాపారాయణంరోజున స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుండి శోభాయాత్రగా శివకిరణ్‌గార్డెన్స్ వరకు వెళ్లటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని హిందూబంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయునిల సమస్యలు పరిష్కరించాలి

**టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయునిల సమస్యలు పరిష్కరించాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ డిమాండ్ చేశారు. కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చేస్తున్న సమ్మె కు మద్దతుగా టిపిటిఎఫ్ సంఘం మంగళ వారం మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యో గులకు సమాన పనికి సమాన వేతనం చెల్లిం చాలన్న సుప్రీంకోర్టు తీర్పు వర్తింపజేయడం లేదు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ మొదటి పిఆర్సీ కమిషన్ ఇచ్చిన సిఫారసు మేరకు కనీస వేతనం చెల్లించడం లేదనీ అన్నారు. ఉద్యోగ భద్రత లేదు, వైద్య సదుపాయం లేదు. కనీసం ఉన్న సెలవులు వినియోగించుకోవాలన్నా ఎన్నో ఆంక్షలు, అన్నింటినీ తట్టుకొని పనిచేస్తున్నప్పటికీ ప్రోత్సాహం కరువైంది అన్నారు. పంజాబ్, మణిపూర్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించారని జరిగిందన్నారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పర్వతి తిరుపతి, చకినాల రామచంద్రం, బండి ఉపేందర్, దూస సంతోష్, శ్రీరామోజు శ్రీనివాస్, సుల్తాన్ శ్రీనివాస్ ఉద్యోగుల సంఘం నాయకులు దేవయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## బిఆర్ఎస్ నాయకులు దావా సురేష్ గారి జన్మదిన సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల బిఆర్ఎస్ నాయకులు దావా సురేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం వాల్మీకి ఆవాసంలో యువ నాయకులు నీలి ప్రతాప్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మా నాయకులు దావా సురేష్ ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని జగిత్యాల అభివృద్ధిలో నిరంతరం కృషి చేయాలని కోరుతున్నామన్నారు... ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, దావా సురేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, చిగుర్ల భగవాన్ రాజ్, చిందం హరీష్, నవదీప్, సాయి, అక్షయ్, ఆదిత్య, ప్రణయ్, అద్విక్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు న్యాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్

తంగళ్ళపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గురుకుల మహిళ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రయత్నంలోనే న్యాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రెహానా తెలిపారు. న్యాక్ నిపుణుల బృందం ఈనెల 9,10వ తేదీన కళాశాలను సందర్శిందని విద్యా ప్రమాణాలను పరిశీలించిందని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధి కోసం సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి అవసరమైన ఏర్పాట్లు చేశారని అన్నారు. ఈ గ్రేడ్ సాధించడానికి కీలకంగా వ్యవహరించిన వైస్ ప్రిన్సిపల్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్, సిబ్బంది, విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రిన్సిపల్ అభినందించారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి కళాశాల అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడానికి మార్గం ఏర్పడింది అన్నారు.

## గంజాయి పట్టివేత కేసు నమోదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో ని వెనుగుమట్ల వెళ్లే సర్కిల్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న గొల్లపల్లి పోలీసులు .గొల్లపల్లి మండలంలోని లోత్తునూరు గ్రామానికి చెందిన లక్కం అజయ్ గంజాయి సరఫరా చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి గొల్లపల్లి గ్రామ శివారులో వేనుగుమట్ల వెళ్లే ఎక్స్ రోడ్ వద్ద అజయ్ ని పట్టుకొని అతని వద్ద ఉన్న 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిర్ర సతీష్ కుమార్ తెలిపారు గంజాయి పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన గొల్లపల్లి ఎస్సై, సిబ్బంది తిరుపతి, వేణు, పూర్ణ సాయి లను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## వేముల సుభాష్ పరామర్శ

ప్రభాతవార్త బుగ్గారం 24 డిసెంబర్ :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడిన హోటల్ రహమాన్ ను పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్.. బుగ్గారం గ్రామానికి చెందిన హోటల్ రహమాన్ శనివారం రోజున కల్లెడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చేతి ఫాక్చర్ అయి జగిత్యాల లోని ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని హాస్పిటల్ కు వెళ్లి రహమాన్ ను పరామర్శించారు బుగ్గారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ గారు.. ఈ కార్యక్రమం లో నగునూరి నర్సగౌడ్, జంగ శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, రాజశేఖర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వేడుకలలో పాల్గొన్న తహసిల్దార్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



క్రిస్మస్ పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పక్షాన తాసిల్దార్ లగిశెట్టి భూపతి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం న ర్మాల గ్రామంలోని హార్వెస్ట్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. చర్చ్ ఫాదర్ రత్నాకర్ ఈ సందర్భంగా క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. డిసెంబర్ 25 న ఏసుక్రీస్తు జన్మించారని, బైబిల్ ఆధారంగా బోధించడం క్రీస్తు మతస్థాపన కోసం రాలేదన్నారు. శాంతి సమాజ ఐక్యత కోసం వచ్చి ప్రపంచ దేశాలలో ఏకైక పండుగ జరుపుకునే క్రిస్మస్ అందరి పండుగనే కానీ కొందరి పండుగ కాదన్నారు. భారతీయులు గర్వించే పండుగగా జరుపుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన అవకాశానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ రత్నాకర్, యెషయా, హిజ్కియా, సోనాదేవదాస్, యేసుదాస్, అమోస్, పౌల్, స్వామి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్

ధర్మారం ప్రభాతవార్త :

ధర్మారం మండలం మేడారం నుండి గోపాల్ రావు పేట్ వరకు నిర్మించతలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఎస్ ఆర్ నిధుల నుండి రూ .45 లక్షల వ్యయంతో ఇట్టి రోడ్డును నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులకు రూ.4438500 విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి వివాహానికి రూ. ll వేలు సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



పేద యువతి వివాహానికి స్థానిక లయన్స్ క్లబ్ నిర్వాహకులు రూ. 11 వేలు సాయం అందించారు. ధర్మపురి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కుంట సత్తన్న , జయ దంపతుల కూతురు వివాహం మూడు రోజుల క్రితం జరిగింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కూతురుకు వివాహం జరిపించగా, వారికి ఆర్థిక సాయం అందించాలని భావించిన లయన్స్ క్లబ్ నిర్వాహకులు మంగళవారం యువతి తల్లికి రూ.11 వేలు సాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు రాపర్తి నర్సయ్య, సిరుప రాజన్న, జక్కు రవీందర్, డా. ఇందారపు రామకృష్ణ, మురికి శ్రీనివాస్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, గట్ల శ్రీనివాస్, జక్కు దేవేందర్, అప్పాల లింగన్న తదితరుల పాల్గొన్నారు.

## గ్రామాల్లోకి మళ్లీ రానున్న వీఆర్వోలు వీఆర్ఏల వ్యవస్థ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :

జగిత్యాల మండల గ్రామాలలో వీఆర్వోలు వీఆర్ఏలు రానున్నారు ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన భూ భారతి బిల్లులలో కొత్తగా గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు తెలిపిన సంగతి తెలిసిందే ఈ మేరకు ప్రభుత్వం మళ్లీ వీఆర్వో వ్యసస్థను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది గ్రామాల్లో పనిచేసేందుకు రెవెన్యూ అధికారుల నియామకానికి కసరత్తు మొదలు పెట్టారు సర్వేయర్ల నియామకంపైనా దృష్టి పెట్టింది గతంలో వీఆర్వోలు వీఆర్ఏలుగా పనిచేసి ఇతర శాఖల్లోకి బదిలీ అయినవారి నుంచి ఆప్షన్లు స్వీకరిస్తున్నది ఈ మేరకు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరాలు సేకరించాలని ఆదేశించారు ఈ నెల 28వ తేదీలోగా వివరాలు అందజేయాలని స్పష్టం చేశారు ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) హర్షం వ్యక్తంచేసింది సంఘం అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి కార్యదర్శి వీ భిక్షం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు కొత్త అధికారుల రాకతో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామస్థాయి రెవెన్యూ అధికారులుగా వెళ్లాలో వద్దో తేల్చుకోలేక పూర్వ వీఆర్ఏలు వీఆర్వోలు మల్లగుల్లాలు పడుతున్నారు గతంలో ఉన్న వీఆర్వో వ్యవస్థ రద్దయిన నేపథ్యంలో కొత్త పోస్టుల నియమ నిబంధనలను ప్రభుత్వం ఇంకా వెలువరించలేదు వెళ్తే ఏ పనిచేయాలి హోదా వేతన స్కేలు వంటివి ఇంకా ఖరారు కాకపోవడంతో వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థ రద్దయినప్పటినుంచి ఇతర శాఖల్లో పనిచేసిన సీనియార్టీని పరిగణనలోకి తీసుకుంటారా లేదా అంటూ తర్జనభర్జన పడుతున్నారు

## డి.ఆర్.డి.ఓ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం రోజున గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ క్రైస్తవులం దరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా డిసెంబర్ 25వ తేదీన ఏసుక్రీస్తు పుట్టిన దినము సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో(డి.ఆర్.డి.ఓ) ముందస్తుగా క్రిస్మస్ కేకును కోసి సంబరాలు జరుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాది హామీ ఎపిడి మదన్ మోహన్ ఏ.ఓ. బాలయ్య డి.పి.యంలు మనిక్ రెడ్డి వెంకటేష్ జిల్లా సెర్ప్ జాక్ యూనియన్ నాయకులు సిబ్బంది దాస్ శ్రీనివాస్ గంగాధర్ విమోచన మరియా రత్నాకర్ రమేష్ హుస్సేన్ రమాదేవి గంగారాం సత్యం సూరయ్య శ్రీనివాస్ అశోక్ పురుషోత్త విజయలక్ష్మి బాగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

**ఆర్డీవో ఎన్.శ్రీనివాస్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



వయోవృద్ధులైన తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే అని .. విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని మెట్ పల్లి ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ ఎన్.శ్రీనివాస్ పేర్కొన్నారు .పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ రచించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాన్ని,అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని మంగళవారం ఆర్డీవో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కేసుల్లో ట్రిబ్యునల్ తీర్పులను పాటించని వారికి 6 నెలల పాటు జైలు శిక్షతో పాటు,జరిమానా విధిస్తామని హెచ్చరించారు.సీనియర్ సిటిజేన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సొదాల కమలాకర్,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మండల అధ్యక్షునిగా శ్రీనివాస్

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



మెటుపల్లి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా కొండ్రికర్ల గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి టౌన్ గౌరవ అధ్యక్షులు వొద్దాటి శ్రీహరి, మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, జిల్లా కార్యదర్శి ఉజ్జగిరి శ్రీనివాస్, నేరెళ్ల దేవేందర్, పెంట లింబాద్రి, గడ్డం పోశెట్టి వివిధ మండల అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోజుకు 50 ఏళ్లు సర్వే చేయాలి - డిఎల్ పి ఓ కొమ్మెర సతీష్

రామగిరి ప్రభాతవార్త:



ప్రతి దినం 50 ఇందిరమ్మ గృహాలను సర్వే చేయాలని మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్ ఆదేశించారు. డి ఎల్ పి ఓ మంథని కొమ్మెర సతీష్ కుమార్ రామగిరి మండలం సుందిల్ల గ్రామములో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించారు. రోజుకి 50 ఇండ్లు సర్వే తగ్గకుండా చెయ్యాలని, అలాగే సర్వే జరుగుతున్న క్రమంలోనే వంద శాతం ఇంటి పన్నులు వసూలు చెయ్యాలని ఆదేశించి నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని, ప్రతి రోజూ సర్వే ను ఉదయం 7 గంటల కే ప్రారంభించాలని ఇట్టి సర్వే ను అతి ముఖ్యమైనది గా భావించి గడువు తేది లోగా పూర్తి చేయాలని ,సర్వే పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి సెలవులు ఉండవని ఆదేశించారు. తదానంతరం గ్రామములో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి ఆదేశించి సిబ్బంది కి తగు సూచనలు జారీ చేశారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి బి రమేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖనిలోని కృష్ణవేణి విద్యా సంస్థలలో మంగళవారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై యేసు క్రీస్తు జీవిత చరిత్ర, యేసు క్రీస్తు పవిత్రత గురించి విద్యార్థులకు తెలిపారు. అన్ని మతాల సమ్మేళనమే కృష్ణవేణి స్కూల్ అని తెలిపారు. చిన్నారులు క్రిస్మస్ తాత వేషాధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. అంతేగాకుండా కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీకి ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఆమోదం పొంది అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేపడుతున్న పూలే, అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమంలో పాల్గొనాలని మంగళవారం గోదావరిఖని పట్టణానికి వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వానించారు. ప్రతిష్టాత్మకంగా ప్రతి ఆదివారం పూలే, అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంపీకి వివరించారు. ఆహ్వానించిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్, ముక్కు సుదర్శన్, దుబాసి మల్లేష్, తొగరి తిరుపతి తదితరులున్నారు.

## ఆర్.జి3 ఏరియాకు స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 బహుమతి

**ఆర్.జి3 జి.యం**

రామగిరి ప్రభాతవార్త: కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో అన్ని ఏరియాల వ్యాప్తంగా సెప్టెంబర్ 16 నుండి 30 వరకు, అక్టోబర్ 2 నుండి 31 వరకు నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా రామగుండం3 ఏరియా 5వ ఉత్తమ ఏరియాగా ఎంపికయ్యింది. దీనికి సంబంధించి సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల్లో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ చేతుల మీదుగా రామగుండం3 ఏరియా తరుపున ఏరియా పర్యావరణ విభాగం డిజియం పి.రాజారెడ్డి, ఓసిపి1 పర్యావరణ అధికారి కిషన్ బహుమతి అందుకున్నారు. వారు మంగళవారం జి.యం. కార్యాలయంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా వివిధ గనులు, విభాగాలలో శుభ్రపరచాల్సిన స్థలాలను గుర్తించి, త్వరితగతిన వాటిని శుభ్రపరచడం, చెత్తను గుర్తించి తొలగించడం, సరియైన పద్ధతులలో కార్యాలయ రికార్డులను భద్రపరచడం, తదితర అంశాలపై నిర్వహించిన పోటీలలో భాగంగా రామగుండం3 ఏరియా 5వ ఉత్తమ ఏరియాగా ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.






## కరాటేలో అంతర్జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ కు ఎంపికైనా కరాటే మాస్టర్ నవీన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



రానున్న జనవరి నెల 18, 19, 20, 21, 22 తేదీలలో 5 రోజుల పాటు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరగనున్న 50 వ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా మరియు టోర్నమెంట్ 2025 జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్, రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ అధ్వర్యంలో నిర్వహించ నున్న అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షకు ఇటీవలే హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో సంస్థాన్ బండాలింగాపుర్ గ్రామానికి చెందిన యటకర్ల నవీన్ ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ తెలిపారు. ఈ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా కార్యక్రమానికి జపాన్ దేశం నుండి విచ్చేయనున్న నలుగురు మాస్టర్ల సమక్షంలో నిర్వహించనున్నారు. మరియు వివిధ దేశాల నుండి కరాటే క్రీడాకారులు ఈ బ్లాక్ బెల్ట్ పరీక్షా, టోర్నమెంట్ పోటీలకు హాజరుకానున్నారు. బ్లాక్ బెల్ట్ పరీక్షా నిర్వహణ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు పవన్ కళ్యాణ్, విశ్వంత్ లు పాల్గొన్నారు.

## ఈసేవా కేంద్రాలతో సత్వర సేవలు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో ఈసేవా కేంద్రం ఏర్పాటు వల్ల కక్షి దారులకు సత్వర సేవలు అందుతాయని మెట్పల్లి సివిల్ కోర్టు సీనియర్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు. పట్నంలోని కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం ఈ సేవా కేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవా కేంద్రాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించిన 29 కేంద్రాల్లో భాగంగా మెట్ పల్లి లో కూడా ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. ఇట్టి సేవా కేంద్రంలో పలు రకాల ఆన్ లైన్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల, కక్షిదారులకు సత్వర న్యాయ సేవలు అందడంతో పాటు, న్యాయవాదులకు కూడా సమయం ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, కాజీపేట స్రవంతి, వాల్గొట్ మహేష్, హరిభూషన్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళా మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక చల్లూరు గ్రామానికి చెందిన మామిడి రాజేశ్వరి (55) భర్త మొండయ్య గత కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతూ గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్ళి చల్లూరు గ్రామ శివారులోని మానేరులో శవామై తేలింది. దీని పై తల్లి మామిడి కనకమ్మ ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం చేయించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి మంగళవారం తెలిపారు.

# అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం పార్లమెంట్ సమావేశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ ఆయనను మంత్రి వర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ లో ఆది శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం భారతీయ జనతా పార్టీలో రెండవ స్థానంలో,దేశానికి హోం మంత్రిగా ఉన్న అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అమిత్ షా అంబేద్కర్ పై మాట్లాడిన మాటలకు దేశం యావత్తు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అమిత్ షాను వెంటనే మంత్రివర్గంలో నుండీ వెంటనే భర్తరఫ్ చేయాలని కోరుతున్నప్పటికీ కనీస స్పందన లేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనర్టీ వర్గాలు ఏకతాటిపైకి వచ్చి అహంకారంతో మాట్లాడిన అమిత్ షాను మాట్లాడే మాటలు ఖండిస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి లేఖ రాయడం జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా అనేక ఆందోళన జరుగుతున్న మోడీ అమిత్ షాను వెనకేసుకు రావడం విడ్డూరమనిఅమిత్ షా పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వేలాది మంది సమక్షంలో ధర్నా నిర్వహించడం జరిగిందని దేవుడి తర్వాత దేవుడిగా పేదవారు అంబేద్కర్ను కొలుస్తారని పేర్కొన్నారు. బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషణ చేసుకొని భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందిం చారని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాం గాన్ని అనుసరించి భారతదేశంలోని ప్రజలకు అనేక హక్కులు కల్పించబడ్డాయని అలాంటి మహనీయుడిపై అమిత్ షా అహంకార పూరితమైన మాటలు మాట్లాడడం దారుణమని మండపడ్డారు.ఇప్పటికే అసెంబ్లీ ఆవరణలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగివచ్చి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని పేదల సంపద ఆదాని అంబానీల దోచుపెడుతుందని ఆదానీ 2014 సంవత్సరంలో సంపన్నుల జాబితాలో 600 పై చీలుకు ఉండి నేడు రెండవ స్థానానికి ఏ విధంగా ఏగబకారో సమాధానం లేదన్నారు. ఈ విషయంపై పార్లమెంట్లో ప్రశ్నించిన 150 మంది ఎంపీలను బహిష్కరించారని దేశంలో నియంతృత్వ పరిపాలన చేస్తున్న బీజేపి ని రాబోవు రోజుల్లో గద్దె దించాలని పిలుపునిచ్చారు. మణిపూర్లో ప్రజలు వారి హక్కులను కోల్పోతున్న ప్రధాని మోడీ, అమిత్ షా వారి గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ దిగివచ్చి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటి అద్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం, నాయకులు సంగీతం శ్రీనివాస్, కనమేని చక్రదర్ రెడ్డి, టోనీ, కాముని వనిత, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు పీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి బయల్దేరారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి నివాసం ఇందిరా భవన్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు గారు కృష్ణారావు గారు మరియు మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ పిసిసి సభ్యులుపట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ...ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ఏవైనా కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ భారత రాజ్యాంగం పరిధిలో రూపొందపడి భారత రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వాలు వారి వారి కర్తవ్యాలు నిర్వహింప చేయడం జరుగుతుందితెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అంటే ఆర్టికల్ 3 , 4 అనుగుణంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ముందుచూపుతో రాజ్యాంగం పొందుపరచడంతో తెలంగాణ రాష్ట్ర కళ సహకారం జరిగిందిఅటువంటి భారత రాజ్యాంగాన్ని గౌరవించుకునే విధంగా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే చట్ట సభకు ఎంపికైనటువంటి ప్రజా ప్రతినిధులు పార్లమెంటు సభ్యులు కానీ శాసనసభ సభ్యులు కానీ శాసన మండలి సభ్యులు కానీ భారత రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే వారి యొక్క బాధ్యత వారి కర్తవ్యాలను నిర్వహించడం జరుగుతుందిభారత రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘించే ఎవరైనా భారత శిక్షస్మృతికి అనుగుణంగా శిక్ష అర్హులు అని చెప్పక తప్పదుయూనియన్ హోం మంత్రి అమిత్ షా ఒకప్పటి గుజరాత్ తడిపార్ తడిపార్ అని ఎందుకు అంటే ఆయన నేర పరువృతి ఆయన ఆలోచన విధానం తెలియజేయడం జరుగుతుందిఅటువంటివారు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కాపడడం మోడీ గారు అటువంటి నేర మోడీ గారు పరువృతి కలిగిన వారిని కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు అప్పజెప్పడం పర్యవస్థానం మనం గమనిస్తున్నామన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగనే కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి కాగలిగారుకేంద్రంలో మోడీ గారు ప్రధానమంత్రి అయ్యారు అంటే భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చరవ రాష్ట్రాలు ఏర్పాటు కానీ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగింది అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మనకు అందించినటువంటి రాజ్యాంగం చరవేమహనీయులు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ గారిని చులకన చేసి మాట్లాడడం సరైనది కాదు ఈ అంశం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదు యావత్ భారతదేశానికి సంబంధించిన అంశం.

# నిరుపేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేసిన లత - ప్రభు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో మంగళవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేద ప్రజలకు అంబాల లత - ప్రభు లు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులకు దసరా పండుగ సందర్భంగా, ముస్లింలకు రంజాన్, బక్రీద్ సందర్భంగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసిన విధంగా, క్రిస్మస్ పండుగ సందర్భంగా తమకు దాత నందిని డ్రెసెస్ వారి సహకారంతో తోచిన సహాయంగా నిరుపేదలకు సుమారు 30 మందికి సుమారు 15 వేల విలువ చేసే దుస్తులను పంపిణి చేయడం జరిగిందని అన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలిపారు.







## అత్యంత వైభవోపేతంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

తంగళ్ళపల్లి,డిసెంబర్ 24,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం కన్నుల పండువగ జరిగింది. స్వామి వారి కళ్యాణం నెమలికొండ రమణాచార్య పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు కళ్యాణానికి హాజరై తిలకించారు.అనంతరం ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మూర్తుల ఊరేగింపు మహిళల కోలాటాల,భక్తుల గోవింద నామాల మధ్య ఘనంగా సాగింది.ఈ సందర్భంగా ఆచార్యులు నమిలికొండ రమణాచారి పంతులు మాట్లాడుతూ ప్రజలు,భక్తులు సుఖసంతోషాలతో ఉండాలంటే నిత్యం దైవనామస్మరణ చేయాలని సేవాభావం కలిగి ఉండాలని పేర్కొన్నారు.లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్,కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన కొయ్యడ మొగిలి (63) అనే రైతు మంగళవారం ఉదయం తన వ్యవసాయ వద్ద గల మోటార్ ను పైకి లాగేందుకు అదే గ్రామానికి చెందిన నారాయణ పురం సతీష్ వెళ్ళగా ప్రమాదవశాత్తూ కాలు జారీ బావిలో పడి తలకు తీవ్ర గాయమై నీట మునిగి మృతి చెందాడు. మృతుని భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## నీలోజిపల్లిలో జిల్లాస్థాయి జూడో క్రీడా పోటీల నిర్వహణ

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలోని కమ్యూనిటీ హాల్ లో జిల్లా స్థాయి జూడో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నీలోజిపల్లి గ్రామ తాజా, మాజీ సర్పంచ్ కూస పద్మ రవీందర్, మండల ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, వెంకటరావు పల్లి తాజా, మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య, జిల్లా జూడో ప్రధాన కార్యదర్శి టి. సత్యనారాయణ, లచ్చి రెడ్డి, ఎల్వి రమణ, జూడో కోచ్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు దేవి ప్రసాద్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బోలుమాల ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, టి. శివ తేజ, కూస మహేందర్, ఇరువాలా మహేందర్, మోకిడే మారుతి, బూరుగుల అనిల్, నాగరాజు, జూడో కోచ్ ప్రశాంత్, టి. సంగీత క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 29,30వ తేదీలలో కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## రౌడీ షీటర్ల, హిస్టరీ షీటర్ల పై

# ప్రత్యేక నిఘా ఏర్పాటు చేపట్టాలి

### గ్రామ పోలీస్ అధికారులను నియమించాలి

### మానకొండూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి అభిషేక్ మొహంతి



**మానకొండూర్, ప్రభాతవార్త :** రౌడీ షీటర్ల, హిస్టరీ షీటర్ల పై పోలీసుల ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి అన్నారు. మంగళవారం మానకొండూరు పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, ట్రైన్ ఐపీఎస్ యాదవ్ వసుంధర పౌరెబి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపి అభిషేక్ మొహంతి రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు, సీసీటీ ఎన్ఎస్ లో పొందపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమక్ష చేశారు, త్వరి త గతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు, విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల వారిగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ లకు పలు సూచనలు చేపట్టారు. పోలీస్ స్టేషన్లో ఎన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డుల నిర్వహణ, సి సి టి ఎన్ ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్,సమాన్లు విధుల పట్ల సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖలో నిజాయితీ క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణమంతా తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఎన్ సి లిటిల్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** మతం మనుషుల్లో మానవత్వం పెంపొందించే విధంగా.. ముఖ్యంగా చిన్నారుల్లో మత సామరస్యం పట్ల అవగాహన కోసం అన్ని మతస్థుల పండుగలను పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏ. ఎన్. సి. పాఠశాల డైరెక్టర్ హరి కృ ష్ణనగరములోని సీతరాంపూర్‌లో గల ఏ.ఎన్.సి. లిటిల్ పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిష్టమస్ వేడుకలను ఘనంగా నిర్వ్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ఆవరణలో ఏసుక్రీస్తు జన్మదిన వృతాంతం తెలిపే విధంగా పూరీపాక నిర్మించారు. క్రిష్టమస్ ట్రీ ని తయారు చేసి వాటికీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదేవిధంగా గాలి బుడగలతో పాఠశాల మొత్తాన్ని అందంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైన చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. ఏసుక్రీస్తు జననం పైన పిల్లలు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో చిన్నారులతో పాటు... ఉపాధ్యాయులు కూడ ఆడిపాడారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. ఇలాంటి వేడుకల ధ్వార పిల్లలందరూ చిన్నతనంలోనే మానవులందరు సమానమనే భావన వారిలో పెంపొదుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ఊటుకూరు మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వర ప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆచీవర్స్‌లో మై జూడే ప్రదర్శన



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో మంగళవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు మై జూడే ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అందులో విద్యార్థులు వివిధ జంతువులు, పక్షులు మొదలైన వన్యప్రాణులను ప్రదర్శించారు.విద్యార్థులు అడవి జంతువులు నీటి ప్రాణులు వివిధ రకాలైన జంతువుల యొక్క ఆహారపు అలవాట్లు వాటిని జీవనశైలిని కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల జంతువులు పక్షుల వేషధారణలో నృత్యం చేస్తూ వన్యప్రాణుల సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హె చ్ .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు జంతువుల సంరక్ష ణ మనందరి బాధ్యత అని తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వ హించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## కాకతీయ గ్రాండ్ పేరెంట్ డే సెలబ్రేషన్స్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ కట్టారాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమును పాఠశాల కరస్పాండెంట్ గున్నాల అర్చన క్రాంతి కుమార్,పాఠశాలకు విచ్చేసిన గ్రాండ్ పేరెంట్స్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థుల యొక్క గ్రాండ్ పేరెంట్స్ కి చిన్నారులచే పాదపూజ నిర్వహించి, ఆ తర్వాత గ్రాండ్ పేరెంట్స్ అందరికీ వన్ మినిట్ గేమ్స్, మ్యూజికల్ చైర్ ఇలా కొన్ని ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు..ఇలాంటి ఆటల పోటీలలో గ్రాండ్ పేరెంట్స్ అందరు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఆటల పోటీలలో గెలిచిన అందరికీ,పాల్గొన్న అందరికీ బహుమతి ప్రధానం చేయడం జరిగిందన్నారు.. గ్రాండ్ పేరెంట్ డే సెలబ్రేషన్స్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇప్పుడున్న ఈ కాలం పిల్లలకు గ్రాండ్ పేరెంట్స్ , పిల్లలకు మధ్య ఉన్న అనుబంధం, ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్ లో తల్లిదండ్రుల వద్ద కంటే వారి గ్రాండ్ పేరెంట్స్ వద్దనే పిల్లలు ఎంతో విలువైన సమయాన్ని గడుపుతుంటారన్నారు.

## భారత్ బ్రాండ్ వాహనాలు

# ప్రారంభించిన కేంద్రమంత్రి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఆహార ఉత్పత్తులు విక్రయాలు జరపాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "భారత్ బ్రాండ్" విక్రయవాహనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత్ బ్రాండ్ అనేది మధ్యతరగతి ప్రజలకు ఆహార ధాన్యాలతో సహా అవసరమైన వస్తువులను సబ్సిడీ ధరలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల బ్రాండెడ్ ఉత్పత్తుల రిటైల్ ధరలు అదుపులో ఉంటాయన్నారు. సహకార సంఘాల ద్వారా ఉత్పత్తులను తక్కువ ధరలకు ధరలకు విక్రయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## పారమితలో

## కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా మంగళవారం నిర్వహించారు.వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, క్రిస్మస్ తాత బొమ్మ చిత‌లేఖనం పోటీలు నిర్వహించారు. క్రిస్మస్ తాత వేషధారణ పిల్లలను ఆకట్టుకుంది. క్రిస్మస్ తాత(శాంతాక్లాజ్) పిల్లలకు,ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్స్ అందజేశాడు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ప్రసాదరావు తల్లితండ్రులకు,విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు,రశ్మిత, ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు,టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీక్రిష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, శ్రీకర్, సమన్వయకర్తలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# అల్ఫోర్స్‌లో క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని, సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని ఏసుక్రీస్తు శాంతికి చిహ్నామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.యేసు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలన్నారు.. మంగళవారం కరీంనగర్ వావిలాలపల్లి లోని ఆల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావర్ణం వెల్లివిరిసే విధంగా ఘనంగా ఏర్పాటు చేసినటువంటి "క్రిస్మన్ సంబరాలకు" ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ దేశవి దేశాల్లో నూతన సంవత్సర ఆవిర్భావానికి సూచికగా ముందస్తుగా ఆకాశమే హద్దుగా విద్యుత్కాంతుల నడుమ, కేరింతల మధ్య బంధుజన ప్రీతితో అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.. ప్రేమఅప్యాయతలకు ప్రతీక అని తెలుపుతూ ఈ పండుగ శాంతి ప్రపంచానికి నాంది పలుకుతుందని చెప్పారు. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరు విధిగా తెలుసుకొని జీవితంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించి సంతోషంగా జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. ఏసుక్రీస్తు శాంతి స్థాపనకై ఎనలేని కృషి చేశారని,ఇతరుల్లో మానవతావాదం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వారిని తోటివారికి సహాయం చేసే విధంగా తయారు చేశారని చెప్పారు.ప్రపంచంలోని అన్ని దేశాలలో క్రిస్మస్ను వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. వారానికి ఒకసారి వారు చేపట్టేటువంటి సామూహిక ప్రార్థనను లోక సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా ఉంటుందని కొనియాడారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అన్ని మతాలకు సమతూల్యంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలను సంబరంగా నిర్వహించుకోవడం సువర్ణావకాశంగా పరిగణిస్తున్నామని తెలిపారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి " ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం,వారు ఆలపించిన గేయాలు ఆలోచిపంపజేశాయి.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు..

కరీంనగర్ వార్త

## స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఫలితాల్లో సత్తాచాటిన ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు





**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ఈ నెల 13న వెలువడిన స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ కానిస్టేబుల్ ఫలితాల్లో 21 మంది విద్యార్థులు, అక్టోబర్‌లో వెలువడిన ఇండియాన్ నేవీలో 5గురు ఢిల్లీ డిఫెన్స్ అకాడమి విద్యార్థులు ఎంపికయ్యారని చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్పష్టమైన, నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దానికోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రతి నిద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని లక్ష్యాలపై దృష్టి పెట్టేలా వాటి సాధనకై నిరంతరం కృషి చేసేలా ప్రోత్సహిస్తూ వారిని పరీక్షలకు అనుగుణంగా మానసిక, శారీరక, అభ్యాసాలని విద్యార్థులకు అందిస్తుండడంతో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు పరీక్షలో విజయం సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మా అకాడమీ తరుపున విద్యార్థులు ఉద్యోగాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి అమ్మాయిలకు సపరేట్ క్యాంపస్‌లో డిఫెన్స్ ఉద్యోగాలకు కోచింగ్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఆధ్యాపక బృందం, సిబ్బంది పల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



## భగవతిలో శీతాకాలం సందడి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ భగవతి పాఠశాలలో ప్రీ ప్రైమరీ కిడ్స్ శీతాకాలపు సందడి చూపరులను ఆకట్టుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు.చిన్నారులుతరగతి గదిని పూర్తిగా మంచు కురిసే విధంగా , క్రిస్మస్ అలంకరణతో , శాంటాక్లాజ్ వేషధారణతో చిన్నారులు సందడి చేశారు. మంగళవారం కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి. రమణ రావు సందర్శించారు.. చలికాలం యొక్క విశిష్టతను , తీసుకునే జాగ్రత్తలను , వారు ధరించిన వెచ్చని దుస్తులను గురించి చిన్నారులకు చక్కగా వివరించారు. చిన్నారులకు అన్ని కాలాల యొక్క విశిష్టతను తెలుసుకునే అవకాశం కలుగుతుందని రమణారావు తెలియజేశారు.

## అల్ఫోర్స్ విద్యార్థులు ఇంగ్లీష్ ఒలంపియాడ్‌కి ఎంపిక



కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:ఆంగ్ల భాషకు విశిష్టత ఉందని ప్రపంచంలో అత్యధిక జనాబా ఆంగ్ల భాషలో మాట్లాడుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ 2వ దశకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఆంగ్ల భాష ద్వారా ఖ్యాతి పొందడమే కాకుండా ఉద్యోగ సాధన కూడా సులభతరం చేయగలుగుతామని అన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష ద్వారా ఆసక్తి కనబర్చడమే కాకుండా ధారళంగా మాట్లాడేందుకు కృషి చేసి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకోవడం ద్వారా ఉత్తమంగా సమాజంలో ఉంటారని వారు తెలిపారు.పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ పోటీలకు ఎంపిక చేస్తూ వారికి కావాల్సిన చేయూతను అందజేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల ఢిల్లీకి చెందిన ప్రముఖ పోటీల సంస్థల అయిన ఎస్.ఓ.ఎఫ్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రథమ విడతలో అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి 2వ దశకు ఎంపికైనారని హర్షం వ్యక్తం చేశారు. 2వ దశకు ఎంపికైన సందర్భంగా విజేతలకు బంగారు పతకాలను ప్రదానం చేసారని చెప్పారు. బంగారు పతకాలు సాధించిన విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందిస్తు భవిష్యత్లో మరిన్ని అపూర్వ విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు రగ్గుల వితరణ



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ప్రభాత వా చిగురుమామిడి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లోని 27 మంది విద్యార్థులకు సీతారాంపూర్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి చిట్టెల మహేష్ తన కుటుంబంతో కలిసి క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని రగ్గులను మంగళవారం రోజున వితరణ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు శీతాకాలంలో ఉపయోగపడే రగ్గులను అందజేయడం తనకు సంతోషంతో బాటు తోచినంతలో సమాజానికి సేవ చెయ్యడం ఆనందంగా ఉందన్నారు. నాకు విద్యాబుద్ధులు నేర్పిన ఈ హాస్టల్ కు నా వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో రగ్గులను అందించడం జరిగిందని మహేష్ అన్నారు. మరో 23 రగ్గులను గ్రామం లోని నిరుపేదలకు కూడా పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు మహేష్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెల మహేష్ దంపతులు, హాస్టల్ వార్డెన్ గడ్డం మహేందర్ రెడ్డి, చర్చి ఫాస్టర్ పౌలు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూబెల్స్‌లో క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మంగళవారం ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా రంగురంగుల బెలూన్లు క్రిస్మస్ బెల్స్, క్రిస్మస్ స్టార్లతో అందంగా అలంకరించారు. నర్సరీ నుండి రెండవ తరగతి చిన్నారులకు ఫాన్సీ కాంపిటీషన్ నిర్వహించారు. చిన్నారుల వివిధ రకాల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి ఏసుక్రీస్తు జీవిత చరిత్రను ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలను అందరికీ వివరించారు.అనంతరం చిన్నారుల ర్యాంపు వాక్ చేశారు.. ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



## టెంపుల్‌కి ఏసీ అందజేత



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేష్ మంగళవారం ఆలయ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు కందుకూరి లక్ష్మరాజం, గాజుల అంజయ్య, జింక శ్రీనివాస్, బూత్కూరి శ్రీనివాస్, కవ్వం పల్లి మహేష్, గోదరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**మానకొండూర్, ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయ ఆవరణలో మంగళవారం మానకొండూర్ గ్రామ అయ్యప్ప స్వామి భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. 18 సార్లు అయ్యప్ప మాల దీక్ష పూర్తి చేసుకున్న గురు స్వామి జలిగామ శంకర్ స్వామికి బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఘనంగా సన్మానం చేపట్టారు. ముందుగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# మారని ప్రైవేట్ ఆస్పత్రుల తీరు

**అనవసర పరీక్షలు సిటీ, ఎమ్మారై స్కానింగ్ లు**

**ఆసుపత్రిలో ఏర్పాటు చేయని ఫీజుల బోర్డులు, అధిక ఫీజుల వసూళ్లు.**

**. ఫైర్ సేఫ్టీ లేని ఆస్పత్రులు అనేకం సూపర్ స్పెషాలి హాస్పటల్ అంటూ అధిక బాదుడు**

**వైద్యులు మారిన బోర్డుల పై పేర్లు మారని వైనం**

**ఆస్పత్రుల లో వైద్యులు మారిన వైద్య శాఖ కార్యాలయంలో మారని ఫైల్లు**

**వైద్యుల పేర్లు ప్రభుత్వ ఆస్పత్రులలో... విధులు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రులలో.**

**. తనిఖీలు చేస్తున్న వైద్య శాఖ అధికారులు ఇప్పటికీ మార్పులు రాని వైనం**

*జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త;*

ఎన్నో ఆశలు పెట్టుకొని రోగులు వైద్య చికిత్సలు నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వస్తుండగా కొందరు వైద్యులు ఇదే అదునుగా భావించి అనవసర పరీక్షలు తో పాటు సిటీ, ఎమ్మారై, స్కానింగ్ ల పేరుతో అధిక డబ్బులు ముక్కు పిండి వసూలు చేయడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక పేషెంట్లు లబోదిబో మంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ,రాయికల్, ధర్మపురి, మున్సిపాలిటీలు ఉండగా 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలు కలుపుకొని 20 మండలాలు ఉన్నాయి. కాగా జగిత్యాల జిల్లాలో సుమారు 300 ప్రైవేట్ ఆస్పత్రులు ఉండగా అందులో జగిత్యాల పట్టణంలోనే 170 నుండి 180 వరకు ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. కాగా గతంలో ఏర్పాటు చేసిన పాత ఆస్పత్రులు లో వైద్యులు నిబంధన ప్రకారమే నిర్వహిస్తున్నప్పటికీ నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులు మాత్రం నిబంధన విరుద్ధంగా అనుమతులు పొందడంతో పాటు ఎలాంటి ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోకుండానే నిబంధనలు విరుద్ధంగా నిర్వహించడంతోపాటు నూతన వైద్యులను ఏర్పాటు చేసుకొని వారి పేర్ల మీద ఆసుపత్రులు ప్రారంభించడం కొద్ది రోజులకే ఆ డాక్టర్లు వెళ్లిపోగా వారి పేర్ల మీదనే ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా వారి పేర్లు బోర్డుల మీదనే ప్రదర్శిస్తూ జిల్లా వైద్యశాఖ లో వారి పేర్లనే ఉంచడం నూతనంగా నియమించుకున్న డాక్టర్ల పేర్లు పంపించకుండా అనేక ఆసుప త్రులు పాత వైద్యుల పేర్ల మీదనే నడిపిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొన్ని ఆసుపత్రులు బోర్డులు ఏర్పాటు చేయగా కొన్ని ఆసుపత్రులు ఎలాంటి ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తో పాటు మల్టీస్పెషల్టి ఆస్పత్రులంటూ స్పెషల్ రూములు ఏర్పాటు చేయడం మౌలిక వసతులు లేకపోయినా ఇష్టం వచ్చిన రీతిలో రోగుల వద్ద అధిక మొత్తంలో చికిత్సల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోగులు ఆస్పత్రులకు పోయిన వెంటనే అనేక పరీక్షలతో పాటు సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ తప్పనిసరిగా చేయించాలంటే అవసరం లేకున్నా పరీక్షలు స్కానింగ్లు చేస్తున్నారని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ఆస్పత్రుల నిర్వాహకుఆర్ఎంపి పి ఎంపీల కు 50 శాతం కమిషన్ ఇస్తామని పేషెంట్లను ఆస్పత్రులకు తీసుకురావాలని మార్కెటింగ్ వారిని ఏర్పాటు చేసి మండలాలకు గ్రామాలకు పట్టణాలకు పంపిస్తూ ఆర్.ఎం.పి పి.ఎం.పి లతో ఒప్పందాలు చేసుకుంటూ పేషెంట్ల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. కొందరు మేనేజ్మెంట్ హాస్పిటల్ ఏర్పాటు చేసుకొని వైద్యులకు మూడు నుండి ఎనిమిది లక్షల వరకు వేతనాలు ఇస్తున్నారు. ఈ వైద్యులే ప్రభుత్వ ఆసుపత్రులలో విధులు నిర్వహించాల్సి ఉండగా 10 గంటల తర్వాత ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడం 12:30కే వచ్చి ప్రైవేట్ ఆస్పత్రులలో విధులు నిర్వహిస్తున్నారు. వారికి అవసరమైనప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం మళ్ళీ ప్రైవేట్ ఆస్పత్రులకు రావడం పేర్లు మాత్రం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉండగా విధులు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రులలో నిర్వహిస్తున్నారని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లలో అధిక మొత్తంలో డబ్బులు తీసుకోగా ఫలు ఆసుపత్రులలో సాస్రచి కిత్సలు నిర్వహించి వారి ఇష్ట వచనా రీతిలో డబ్బులు వసూలు చేస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆస్పత్రులలో కాంపౌండర్లు సిస్టర్లు డబ్బులు పేషెంట్ల వద్ద అధిక మొత్తంలో ఇవ్వాలని డిమా డిమాండ్ చేయడంతో చేసేది లేక పేషెంట్లు అడిగినంత ముట్ట చెపుతున్నట్లు పేషెంట్లే పేర్కొంటున్నారు. అంతేకాకుండా కొన్ని ఆస్పత్రులు ఒక ప్రాంతాల నుండి మరో ప్రాంతం మారినప్పటికీ నిబంధన ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది ఎలాంటి అనుమతులు లేకుండానే ఆసుపత్రులు ఒక ప్రాంతాల నుండి ఇంకో ప్రాంతానికి మార్చుతూ ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడం గమనార్హం. జిల్లాలో ప్రవేట్ ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధన ప్రకారం జరగకు ండా అనేక అవకతవకలు నిబంధ నలు వ్యతిరేకంగా నిర్వహించడం మౌలిక సదుపాయాలు లేకపోవడం వైద్యులు మారిన మళ్లీ అనుమతులు పొందకపోవడం ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోకపోవడం ఫీజు బోర్డులు ప్రదర్శించకపోవడం స్కానింగ్ ల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం కొన్ని ఆస్పత్రులలో అబార్షణాలు పాటు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం ఇలా అనేక ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడం , తప్పులు దొర్లినాయని దారించడం కేసులు పెట్టడం వదిలిపెట్టడంతో మళ్లీ యధాతథంగానే ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎప్పటిలాగానే ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తు రోగుల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ఆసుపత్రి యజమానుల, తోపాటు వైద్యుల పై చట్టపకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలను వ్యతిరేకంగా నిర్వహిస్తే కఠిన చర్యలు.. ప్రమోదు జగిత్యాల జిల్లా వైద్యాధికారి జగిత్యాల జిల్లాలో అనేక ఆసుపత్రులు ఉన్నాయని ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్యులతో పాటు మేనేజ్మెంట్ వారు ఆసుపత్రులలో ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు క్వాలిఫై డాక్టర్లను ఏర్పాటు చేసుకోవాలని క్లినికల్ యాక్ట్ ప్రకారం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేషెంట్లను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చికిత్సలు చేయడంతో పాటు నిబంధన ప్రకారం డబ్బులు తీసుకోవాలని ఆస్పత్రులలో ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోవాలని అనవసరమైన టెస్టులు పేషెంట్ లకు రాయవద్దని అవసరం ఉంటేనే ల్యాబ్ స్కానింగ్ లు చేయించాలని పేర్కొన్నారు అలాగే ఆసుపత్రులు మార్చిన డాక్టర్లు మారిన అనుమతులు తీసుకోవాలని ఆస్పత్రి వేరే డాక్టర్ల పైన అనుమతులు తీసుకోవడం ఇతర డాక్టర్లు నిర్వహించడం చట్టపకారం నేరమని అట్టి ఆసుపత్రులపై మొదట నోటీసులు ఇచ్చి ఫైన్ విధిస్తామని అయినా మార్పు రాకపోతే ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆసుపత్రులను సీజ్ చేస్తామని పేర్కొన్నారు

# వరంగల్ నగరానికి హరీష్ రావు ఎందుకు వచ్చాడో చెప్పాలి

## ఎంఎల్. ఏ నాయిని రాజేందర్ రెడ్డి

*డిసెంబర్ 24, ప్రభాతవార్తబాలసముద్రం :*

బాలసముద్రం :స్వామి కార్యం సకార్యం చేసుకునే హరీష్ రావు వరంగల్ ఎందుకొచ్చాడో చెప్పాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుభకార్య నిమిత్తం జిల్లాకు వచ్చి మీడియా అటెన్షన్ తీసుకోవడానికి ప్రయత్నం చేశారు. ఐకానిక్ ల ఉన్న జిల్లా కారాగారాన్ని కులగొట్టింది మీరు కదా.. ప్రగతి భవన్,రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. వరంగల్ దవఖానా ఎందుకు పూర్తి చేయలేక పోయారు. 10 సంవత్సరల్లలో ఏం.జి.ఏ. హాస్పిటల్ వైద్యుల కొరత ఉన్న ఎందుకు భర్తీ చేయలేదు ? జిల్లాలో ఒక గుర్తింపుగా ఉన్న కారాగారం కూలగొట్టి కాలయాపన చేసి పబ్బం గడిపిన మీరు ఈ రోజు నిర్మాణాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. హాస్పిటల్ నిర్మాణం పేరుతో భూమి పేపర్ పెట్టి 1400 కోట్లు మహారాష్ట్ర బ్యాంకు లోన్ పొంది కమిషన్లు తీసుకున్నది మీరే కాదా ? సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపేముందు మీ పదేళ్లలో వాళ్లను రెగ్యులర్ ఎందుకు చేయలేదు. మీరు ముందు వాళ్లకు క్షమాపణలు చెప్పి సంఘీభావం తెలియజేయండి. ప్రజా ప్రభుత్వం గౌ ముఖ్యమంత్రి గారు ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే రైతు బంధు అని పక్కదారిలో రైతులను రెచ్చగొడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఓర్వలేక ప్రజలను,సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ప్రజలకు మేలు చేయడం లేదు. వరంగల్ నగరానికి నువ్వు వచ్చిన కారణం ఏంటో ప్రజలకు చెప్పాలి. పది సంవత్సరాలలో మీరు తెలంగాణాను సర్వనాశనం చేసినారు ఇప్పటికి మీరు చేసిన అప్పులకు



మేము వడ్డీలు కడుతున్నాం. అండర్ డ్రైనేజి, ఏది మాస్టర్ ప్లాన్ ఏది , ఔటర్ రింగ్ రోడ్, ఏది కాళోజి కళాక్షేత్రం ఎక్కడికి పోయాయి ? మీరు చేసిన అభివృద్ధి ఏది ఏ మొఖం పీతుకొని ప్రెస్ మీటర్ పెట్టినావు ? నువ్వు వచ్చిన పని ఏందీ నువ్వు ప్రెస్ మీట్ పెట్టి ఏం మాట్లాడుతున్నావు మీరు మీ ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా మీకు మారరా రెచ్చగొట్టే మాటలు మాట్లడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు. మీ దొంగ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గారి శుభకార్యం కోసం వచ్చి ప్రగల్బాలు పలికిన మాజీ మంత్రి హరీష్ రావు గారికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దీటుగా సమాధానం చెప్పారు.




# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, 40 సబ్సిడీతో విత్తనాల పంపిణీ

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 24 వరంగల్:*

రాయపర్తి మండల కేంద్రంలో రైతు వేదిక నందు రైతు సోదరులు వరి నాటు వేసుకునే రైతులకు వినీళీలీ (జాతీయ ఆహార భద్రత మిషన్)కింద రైతులకు 40 సబ్సిడీతో విత్తన పంపిణీ జరుగుతుంది. సబ్సిడీలో ళివిళి 15 ణ్ణి మరియు వెయ్యి పది 25 ణ్ణి సీడు ఇస్తున్నారు. కావున రైతులందరూ సబ్సిడీకి విత్తనాలను వినియోగించుకోవాలని, రైతన్నలందరు తక్కువ ధర కి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ తీసుకోవాలని ఇది రైతు పక్ష పాత ప్రభుత్వం అని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్ధంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు వైస్ చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్సై జక్కుల పరమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

*శాయంపేట, డిసెంబర్ 24,ప్రభాతవార్త:*

శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ ను పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ ధైనంపల్లి సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి ఎస్సై ని కలిసి శాలువాతో సత్కరించారు.

# కల్యాణ లక్ష్మినషాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 24 రాయపర్తి*



మండలంలోని రైతు వేదికలో జరిగిన కల్యాణ లక్ష్మీ షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని 45 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 45,00,720 రూ లను పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# విశ్వభారతిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ విశ్వభారతి విద్యాసంస్థలైన విశ్వభారతి హైస్కూల్, నవోదయ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్స్‌లో ముందస్తుగా ఘనంగా క్రిస్మస్‌వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ పాల్గొని ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు శాంతా క్లాస్ వేషాధారణలో ఆకట్టుకున్నారు. యేసుక్రీస్తు పుట్టుకను, వారి జీవన శైలిని నాటిక ద్వారా ప్రదర్శించారు. క్రైస్తవ పాటలకు చిన్నారులు డ్యాన్స్‌లు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, నోయల్ జోసెఫ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఇన్‌ఛార్జిలు మధూకర్, జగన్, ఆశాలత, శైలజ, స్వప్నకుమారి, సునీత తదితరులున్నారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు

**- పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవ రావు**

**- నూతనంగా 160 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, 74 ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాబోయే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు చేపట్టామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వేసవి కాలం డిమాండ్ దృష్టిలో పెట్టుకొని రాబోయే వేసవి కాలంలో పెరగబోయే విద్యుత్ డిమాండ్ అంచనా మేరకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, గతంలో గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ (డిటిఆర్)పై లోడ్ భారం ఎంత ఉందో టెస్టర్ రీడింగ్ తీసుకొని దానికి అనుగుణంగా నూతనంగా 160 ట్రాన్స్ ఫార్మర్లను అమర్చడం జరుగు తుందని, లోడ్ ప్రకారం 74 ట్రాన్స్‌ఫార్మేర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని అన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించేందుకు 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ వ్యవస్థ పటిష్ట పరుస్తూ ప్రతి ఒక్క 33/11 కెవి సబ్ స్టేషన్‌కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామని, ఓవర్ లోడ్ ఉన్న 33 కెవి, 11 కెవి ఫీడర్లను గుర్తించి లోడ్ రిలీఫ్ చేసేందుకు లోడ్ బదలాయింపు చేస్తున్నామని, తద్వారా లోడ్ భారం తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు. గత వేసవిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని వచ్చే వేసవిలో వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో ప్రతి ఉద్యోగి కంకణ బద్ధులై పని చేస్తున్నారని, పెద్దపల్లి సర్కిల్ సూపరిండెండెంట్ ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సేఫ్టీ జీఎం దంపతులకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో గతంలో జీఎంగా విధులు నిర్వహించి ప్రస్తుతం సేఫ్టీ జీఎంగా విధులు నిర్వహిస్తున్న చింతల శ్రీనివాస్ లక్ష్మి దంపతులను స్థానిక ఇల్లందు క్లబ్‌లో రామగుండం రీజియన్, ఎఎల్‌పి జీఎంలు, వారి సతీమణులు ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలనుఅందజేసి వారి సేవలను కొనిమాడారు. ఈ సందర్భంగా జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్జీ 1లో 14 నెలలో అందరితో క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ జీఎంలు సుధాకర్, వెంకటయ్య, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆర్జీ రీజియన్ జీఎం సేఫ్టీ గుప్తా, జీఎం క్వాలిటీ బైద్య, ఎస్ఓటుజీఎం గోపాల్ సింగ్, చిలుక శ్రీనివాస్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు తదితరులున్నారు.

## సిపిఐ 100 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

ఓదెల ప్రభాత వార్త :



ఓదెల మండలంలోని పలు గ్రామాలలో భారత దేశం లో 26 డిసెంబర్ 1925 కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆవిర్భవించి100 వసంతాలలో అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్ర జండా ఎగరవేయాలని సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన చరిత్ర గలదని అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కార్మిక కర్షక అణగారిన వర్గాల కోసం పోరాటం చేసి శ్రామికుల హక్కు కోసం పోరాటం చేసి రోజుకు 8 గంటల పని దినం అదేవిధంగా సరైన వేతనం ఇవ్వాలని పోరాటం చేసిన చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతా ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, మండల కార్యదర్శి కోడం స్వామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# గరుడా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని గంగారం గ్రామం లో ఉన్న గరుడ ఆంజనేయస్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవ పూజలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ సందర్భంగా వేద పండితులు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు, కలశ పూజలు హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు వాసాలమర్రి సత్యనారాయణ శర్మ ప్రధాన అర్చకులు నీటూరి అంబరీ శర్మ, త్రిలోక్ శర్మ ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు మాజీ సర్పంచి ఈద సత్యనారాయణరెడ్డి, కాల్వ వేమారెడ్డి భక్తులు గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## అమిత్ షా వాఖ్యలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి అన్నారు . మంగళవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి మాల సంఘం నాయకులతో కలిసి పూలదండ వేసి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేద్కర్ చూపిన మార్గాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని , ఆయన చూపిన ప్రజాస్వామ్య, సమానత్వం, న్యాయం వంటి విలువల కోసం తాము పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, మాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు మైనార్టీ పాఠశాల విద్యార్థుల ఎంపిక

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి పోటీలకు మండలంలోని దుబ్బాపల్లి గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 విద్యార్థులు ఎంపికయ్యారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో వివిధ విభాగాల్లో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ పేర్కొన్నారు. కబడ్డీ లో ఎండి ఇక్రియ , గౌస్, అట్య పట్యా విభాగంలో సలీం ,ఎం. సుశాంత్, ఖోఖో లో సజీద్ విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ విద్యార్థులను, పి.ఈ.టి మమత ను అభినందించారు. కరీంనగర్ బాలుర 3 గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆటలలో చక్కని శిక్షణ అందించి పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ , మైనారిటీ గురుకులాల సమన్వయ అధికారి సురేష్ , ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ ను , ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

## 26న జరిగే సిపిఐ శతవసంతోత్సవాలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100వ వసంతంలోకి సిపిఐ అడుగు పెడుతున్న సందర్భంగా వాడవాడల ఎర్ర జెండాలు ఎగుర వేసి శతవసంతోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ పిలుపునిచ్చారు. ఈ నెల 26న ఉదయం 10గంటలకు స్థాని భాస్కర్ రావు భవన్‌లో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమై సాయంత్రం 5గంటలకు భాస్కర్ రావు భవన్ నుంచి ఊరేగింపు నిర్వహించి, స్థానిక చౌరస్తాలో సభ నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# చివరి మడి వరకు సాగునీరు అందిస్తాము

**చొప్పదండి నియోజకవర్గం లోని రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు నారాయణపూర్ రిజర్వాయర్ను నింపి యేసంగి పంటకు సాగునీరు అందజేస్తాం**





**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గానికి వర ప్రదాయనిగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నిలుస్తుంది. నారాయణపూర్ రిజర్వాయర్ జలకళను సంతరించుకుంటూనే పంటలకు సాగునీరు అందుతుంది. చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నాము. నియోజక వర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతు కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యం గా పని చేస్తున్నాం. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపి ఏసంగి పంటలకు సాగునీరు అందజేస్తాం. రైతులు ప్రతిపక్షాల మాటలను విని ఆందోళన చెందవద్దు. ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాము. కాగా నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపి యేసంగి గంటలకు సాగునీరు అందజేస్తామని ప్రకటించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు నియోజకవర్గ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఇరిగేషన్ నిని శ్రీనివాస్ గుప్తా, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్,పడ్నాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందు, బొడ్డు మహేష్, కరుణాకర్ ,మధు, పడితపల్లి కిషన్,ముద్దం నగేష్,వేముల అంజి, ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన సిద్ధార్థ విద్యార్థిని

**..అభినందించిన సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి**




**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి క్రీడ పోటీలలో ఎంపిక కావడంతో సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందించారు ఈ మేరకు తెలంగాణ లోని జనగామ జిల్లాలోని ధర్మకంచ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలలో మనిషా సౌజన్య శృతి విద్యార్థులు కరీంనగర్ జిల్లా జట్టు తరఫున పాల్గొన్నారు రాష్ట్రంలో మూడోస్థానముగా నిలువగా మనిషా జాతీయస్థాయి క్రీడ పోటీలకు ఎంపి కయ్యారు డిసెంబర్ 31 నుండి జనవరి 2 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నోలో నిర్వహించే క్రీడ పోటీల్లో మనీషా జాతీయ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి మాట్లా డారు పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచు కోవాలని అన్నారు చదువుతోపాటు క్రీడా రంగంలో రాణిస్తే ఉజ్జల భవిష్యత్తు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా ఆంజనేయులు

**మల్యాల, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కంపెనీ అధ్యక్షునిగా మల్యాల మండల కేంద్రానికి చెందిన గాండ్ల ఆంజనేయులు ఎన్నికయ్యారు, ఇప్పటికే అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న ఆంజనేయులు వరంగల్లో జరిగిన యూనియన్ ఐదవ మహాసభల్లో రెండోసారి ఆంజ నేయులుకి అవకాశం దక్కింది, ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంజనేయులు పేర్కొన్నారు

## గుడుంబా నిందితుల బైండోవర్



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలో గతవారం కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు జరిపిన దాడులలో గుడుంబాతో పట్టబడి కేసు నమోదైన కుంటాల అంజయ్య కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులను మంగళవారం చొప్పదండి మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్ ఎదుట ఒక సంవత్సర కాలం లక్ష రూపాయలకు బైండోవర్ చేసినట్లు రూరల్ సీ ఐ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్ళీ గుడుంబాతో పట్టబడినట్లయితే లక్ష రూపాయల జరిమానా లేదా ఒక సంవత్సరం జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు. మళ్ళీ మళ్ళీ అదే నేరం చేసినచో పీడీ చట్టం కూడా ప్రయోగిస్తామని హెచ్చరించారు

## అల్లు అర్జున్ పై కాదు ఆసరా పెన్షన్ల పై దృష్టి సారించండి

**....జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు**



**మల్యాల, ప్రభాతవార్త** సినీ నటుడు అల్లు అర్జున్ పై చర్చ కంటే ఆసరా పెన్షన్ పై అసెంబ్లీలో చర్చిస్తే అసలు విషయం బయట పడుతుందని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు, మంగళవారం మల్యాల మండలం తక్కల్లపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా, ఆసరా పెన్షన్లను 4 వేలకు పెంచుతామని అమలు చేయలేదని, కనీసం భర్త చనిపోయిన వితంతువులకు కూడా పెన్షన్ ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధానాన్ని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుందని, అల్లు అర్జున్ పై పెట్టిన దృష్టి కంటే తెలంగాణ ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు, కార్యక్రమంలో కొక్కెర మల్లేష్ యాదవ్, మల్లికార్జున్, మారుతి, వినోద్, మోనిక్ భారత్ ,భాస్కర్ పాల్గొ న్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాతవార్త**

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మంగళవారం మల్యాల మండలం మానాలలో రాజ్ కుమార్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలి పి ఆశీర్వదించారు, అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న తకలపల్లి మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, పోతారం సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, మాజీ సర్పంచు కుమారస్వామి, మానాల మాజీ ఉప సర్పంచ్ రాజన్న, తాటిపల్లి మాజీ ఎంపిటిసి చిన్న దుర్గయ్య, నాయకులు పులి గంగాధర్ గౌడ్ ,మహేష్, సుధాకర్, దశరథం, శ్రీనివాస్ గౌడ్ ,అనిల్ రెడ్డి,అమీర్, గంగాధర్ పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## గ్రంథాలయ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చొప్పదండి ప్రభాతవార్త**



కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషంను చొప్పదండి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ మేరకు చొప్పదండి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముథం తిరుపతి గౌడ్ రుక్మాపూర్ మాజీ ఎంపిటిసి ముద్దం రంగన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్ ఆయనను కలిసి సన్మానం చేశారు తమ హయాంలో జిల్లా గ్రంథాలయాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని వారు అన్నారు

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త**



చొప్పదండి పట్టణంలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ముకుంద రెడ్డిజిల్లా సిపిఎం సెక్రటరీ సిఐటియు నాయకులు యు. శ్రీనివాస్ పాల్గొన్నారు విద్యార్థులు ఉత్సాహంగా క్రిస్మస్ ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబరాజు ఇన్చార్జ్ మేడిశెంబయ్య ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త** టీ బి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు ఈ మేరకు పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టీ బి నిర్మూలనపై 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు ఈ సందర్భంగా వ్యాధికి సంబంధించిన లక్షణాలను నివారణ చర్యలను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన ఆసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి నోడల్ సూపర్వైజర్ జాకీర్ పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు



# హాస్టల్ లలో మౌలిక వసతులు లేక ఇబ్బంది విద్యార్థులు

-ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్ కుమార్

రాష్ట్రములో 49 మంది విద్యార్థులు మృతి చెందారు

- ఏబీవీపీ నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో సరైన వసతి భోజనం లేక విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని ఇవి ప్రభుత్వ హత్యలేనని ఏబీవీపీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ ఆరోపించారు మంగళవారం వేములవాడ లోని బీసీ హాస్టల్ ను ఏబీవీపీ నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ హాస్టల్ పాడుబడ్డ భవనం గా మారిందని వెంటనే మరమ్మతులు చేయాలనీ, హాస్టల్ కి రావడానికి దారి సరిగా లేకపోవడం తో వర్ష కాలం లో బురద మాయం అవుతుందనీ అన్నారు. హాస్టల్ ముందు బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు కిలో మీటర్ దూరం వరకు నడిచి వెళుతున్నారని వెంటనే రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు గడవకముందే 49 మంది గురుకుల హాస్టల్స్ విద్యార్థులు మరణిస్తే ఏ ఒక కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించలేదని విమర్శించారు ఇప్పటికైనా హాస్టల్స్ లో నాణ్యమైన ఆహారం అందించాలనీ, సమస్యలు పరిష్కారం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పరిష్కరించకపోతే ఏబీవీపీ నుండి తీవ్ర ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు, కార్తీక్, వర్షిత్, రామ్ చరణ్ ,ఆదిత్య ,హరినాథ్ ,అభినయ్, అజయ్, అశ్విత్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## మహాలక్ష్మి వీధిలో డ్రైనేజీ, సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

-సిపిఐ నాయకులు కడారి రాములు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :



డిసెంబర్ 24 వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి లో మురికి కాలువలు,సీసీ రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే సిసి రోడ్లు నిర్మించాలని సిపిఐ నాయకులు కడారి రాములు ప్రభుత్వాన్ని కోరారుమంగళవారం ఆయన మహాలక్ష్మి వీధిలో మాట్లాడుతూ నాలుగ వ వార్డ్ లో ఉన్న పాత సీసీ రోడ్లను మరమ్మతు చేస్తున్నారు కానీ నాణ్యత ఉండడం లేదని,అలాగే నూతన సీసీ రోడ్లు వేసినా 6 నెలల లోపే పగుళ్లు వచ్చి రోడ్లు చెడిపోతున్నాయని,రోడ్లు గాని,మోర్లు గానీ నాణ్యతగా నిర్మించాలని,నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్ లపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మురికి కాలువల్లో నీరు ఒక్కచోటే నిలువ ఉండడంవల్ల దోమలు చేరి,ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని,మున్సిపల్ శాఖ వారు మోర్లలో నీటి నిలువ ఉండకుండా చర్యలు తీసుకొని,బ్లీచింగ్,ఫాగింగ్ మిషన్, దోమల మందుతో నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పండుగ చంద్రయ్య,కుమ్మరి,.లక్ష్మిరాజ్యం,దయ్యాల అంజయ్య ,4 వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ బిసి యువజన విభాగం గ్రామాల అధ్యక్షుల నియామకం

కోనరావుపేట, ప్రభాతవార్త.



జాతీయ బిసి యువజన విభాగం కొనరావుపేట మండల అధ్యక్షుడు ఎక్కడ దేవి జలంధర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులను మంగళవారం నియమించారు. కార్యక్రమంలో జాతీయ బిసి యువజన విభాగం జాతీయ కార్యదర్శి అమరగొండ అజయ్, బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీ, మండల ఉపాధ్యక్షులు అబ్బసాని సందీప్, నాయకులు అభిషేక్, సాయి, మధు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని బాసవపేటకు బైరగుని వినేష్, ధర్మారంకు జావ తిరుపతి, ఎగ్లాస్పూర్‌కు దండు నవీన్, కనగర్తికి మోతుకుపల్లి ప్రశాంత్, కొలనూర్‌కు ఇమిడిసెట్టి వినోద్, కొనరావుపేటకు బోయిని ప్రవీణ్, కొండాపూర్‌కు ప్రశాంత్, మల్కాపేట్‌కు పయవుల సందీప్, మామిడిపల్లికి మారుపాక అనిల్ కుమార్, మరిమడ్లకు జంగాపల్లి తిరుపతి, మర్తనపేటకు జవాజి శ్రీహర్ష, నాగారంకు బొడ్డు ఉజ్వసంత్, నిమ్మపల్లికి ఇదగిరి నరేష్, నిజామాబాద్‌కు లంబ రవి, పల్లిమక్తకు నందగిరి విష్ణు, శివంగలపల్లికి కోరేపు చంద్రకాంత్, సుద్దాలకు మెండె వెంకటేష్, వట్టిమల్లకు గంగారం సంపత్ కుమార్, వెంకట్రావుపేటకు కర్నాల మహేష్, రామన్నపేటకు బుర్ర ఆంజనేయులను ఎన్నుకొని నియామకపు ఉత్తర్వులను అందజేశారు.

## రాజన్నను దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సమేతంగా మంగళ వారం దర్శించుకున్నారు. ప్రత్యే క పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో ఆలయ పర్యవేక్ష కులు బి.తిరుపతి రావు ఎమ్మెల్యే దంపతులకు శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ అశోక్, ఎన్.రాజేందర్, సింహాచారి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## యేసు చూపిన మార్గంలో నడవాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

సమాజంలో శాంతి నెలకొనాలంటే యేసు చూపిన మార్గంలో నడవాలని పలువురు వక్తలు అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలోని అగ్ని జ్వాల పెంత కోస్ట్ చర్చిలో మంగళవారం ముందస్తుగా ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.




అనంతరం కేక్ కట్ చేసి పంచారు. యేసు బోధనలను వివరించారు. ప్రతీ ఒక్కరూ యేసు బోధనలు పాటిస్తూ శాంతి, ప్రేమ, కరుణ అలవరుచుకోవాలని అన్నారు. మానవాళి పాపాలకు సిలువప్పై యేసు క్రీస్తు మరణించి, మృత్యుంజయునిగా నిలిచి మానవాళికి క్షమాభిక్షను ప్రసాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, మార్కెట్ డైరెక్టర్లు మానాల లింగయ్య, ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, మాల మహానాడు మండల అధ్యక్షుడు మాందాల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు గొట్టె రుక్మిణి, రాస రవీందర్ రెడ్డి, మస్కూరి కాశీరాం, బుర్ర రవీందర్, పత్కుల ప్రకాష్, చర్చి పాస్టర్ విద్యానందం, పాస్టర్లు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఐలయ్య

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ మండల అధ్యక్షుడిగా పెద్ద పాపయ్య పల్లి కు చెందిన మాదం ఐలయ్యను నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ తెలిపారు. బీసీల ఐక్యత కోసం, హక్కుల సాధన కోసం సంఘం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సదానందం, ఐలయ్య గౌడ్, దాసరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

- తీవ్ర గాయాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మారం రాజిరెడ్డి మంగళవారం తెల్లవారుజామున గ్రామ శివారులో తన పంట చేనుకు నీరుకు పెడుతుండగా అదే సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు దాడి చేయగా ఎడమ చేతి మట్ట పై తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు అంజలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల ఎంజెపి విద్యార్థిని జి. అంజలి ఎంపికైంది. గత నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో అండర్ - 17 విభాగంలో ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో అంజలి అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న 68వ జాతీయ స్థాయి ఎస్జిఎఫ్ఐ రగ్బీ పోటీలు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగనున్నాయి. ఈ పోటీలలో అంజలి పాల్గొననుంది. అంజలి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. రాగమణి, వ్యాయామ ఉపాధ్యాయురాలు చిరుత, కవితలు హర్షం వ్యక్తం చేశారు.

## మేడారం నుండి గోపాలరావుపేట్ ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలో మంగళవారం రోజున దిలీలి నిధుల ద్వారా 45 లక్షల వ్యయంతో మేడారం గ్రామం గొల్లవాడ నుండి గోపాలరావు పెట్ వరకు మంజూరు అయినా ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనంతరం మండల ఎంపిడిఓ కార్యాలయంలోఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనీ 44,38,500 లక్షల రూపాయల విలువ గల 150 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసం

సందడిభక్తుల ప్రత్యేక పూజలు

ఎండపల్లి,,ప్రభాతవార్త:

మండలంలోని గుల్లకోటలో గల ప్రముఖ వేణు గోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రతి రోజూ వేకువ జామున ఘనంగా ప్రారంభమవుతున్నాయి, ఆలయం లో భక్తులు,వేణుగోపాలుని నామ స్మరణ తో తమ భక్తిని చాటుకున్నారు ,అనంతరం ఉత్సవమూర్తిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దర్శన భాగ్యం కొరకు,భక్తులు అధికంగా తరలి వచ్చి ధనుర్మాస పూజా వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులకు ప్రముఖ అర్చకులు రంగాచార్యులు,పూజ కార్యక్రమాలు నిర్వ హించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

కోరుట్ల వార్త

# సిఎంఆర్ఎఫ్, ఎల్ ఓసి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి సంబంధించిన పదిహేను లక్షల అరవై నాలుగు వేళ ఐదు వందల రూపాయల విలువగల 56 సీఎంఆర్ చెక్కులు లబ్ధిదారులకు అందించారు. పట్టణానికి చెందిన టూబ మహీన్ కు మంజూరైన రూ. 60వేల, సంగెం గ్రామానికి చెందిన వి.మల్లేశంకు రూ.2లక్షల, తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన ఏ.నర్సు కు రూ.1 లక్ష 15 వేల రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. మండలంలోని ఐలాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ గారి నిధులు 5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ ఎంపీపీ తోట నారాయణ, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు చీటి వెంకటరావు, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు సురవేణి భూమయ్య, బొలుమల్ల గంగారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని కలెక్టర్ కు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ మంత్రి అమీషాను మంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చింది. అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమితాషా చేసిన వ్యాఖ్యలకు నిరసన గాఅమితాషా ను పదవి నుండి తొలగించలని డిమాండ్ చేస్తూజగిత్యాల జిల్లా కేంద్రం లో కలెక్టర్ కు వినతి పత్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభను జయప్రదం చేయండి

కోరుట్ల, ప్రభాతవార్త:



మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27న జగిత్యాలలో నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ కోరారు. కోరుట్ల పట్టణంలోని పురపాలక సంఘంలోని పారిశుద్ధ కార్మికుల సమావేశం జరిగింది. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధానంగా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలని గత కొన్ని ఏళ్లుగా పోరాటాలు చేసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయన్నారు. సమస్యల పరిష్కారం కొరకు చర్చించుటకు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 28న హైదరాబాదులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని, జగిత్యాల జిల్లా మహాసభ ఈనెల 27న విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పట్టణ కార్యదర్శి ఎస్.ఎం రాధ, ఏఐటిసి నాయకులు పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడగా అధ్యక్షులుగా చిట్యాల నవీన్, ప్రధాన కార్యదర్శిగా రాగుట్ల సాయికుమార్, కోశాధికారిగా ఎర్ర రాజకుమార్, ఉపాధ్యక్షులు ఉప కార్యదర్శిగా చిట్యాల రాజనర్సయ్య, మోతె చంద్రప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సుగుణ, భారతి, కనుకవ్వ గంగారం, అశోక్, సాయినాథ్, తెడ్డు సాయిలు ఎన్నుకయ్యారు.

## ఘనంగా అయ్యప్ప అష్టదశ కలశ మహా పడిపూజ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:




కోరుట్ల పట్టణంలోని శ్రీ దుర్గా దేవాలయం కాలేజ్ గ్రౌండ్ వ ద్ధశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ గారి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప అష్టదశ కలశ మహా పడిపూజ సోమవారం రోజు రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని అయ్యప్పకు ఇష్టమైన18 నెయ్యి జ్యోతులు,1008 నూనె దీపాలు వెలిగించి శ్రీ అయ్యప్ప అష్టాదశ కలశ మహాపడిపూజ కనుల పండుగగా వైభవంగా జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణకై హిందుత్వమే జీవన విధానం అని ప్రజలలో చైతన్యం నింపుతూ,నష్ట నివారణ దోషాలు తొలగి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనిప్రతి సంవత్సరం అయ్యప్ప పడిపూజ నిర్వహించడం జరుగుతుంది.. ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## మృతుడు లచ్చయ్యకు నివాళులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిపెల్లి లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టి పెల్లి సుధాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడగాని వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండి. బాబు, గుడి శేఖర్ రెడ్డి, అనుముల హరికృష్ణ, మెరుపుల మహేష్, నీరటి ప్రదీప్, కళ్లెపెల్లి సతీష్, బాలాగోని వెంకటేష్, అద్దంకి రమేష్, రోమాల అజయ్, మార్కెట్ కార్యదర్శి రమణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బోలుమల శంకర్, ఉయ్యాలా శ్రీనివాస్, కట్ట లచ్చయ్య, జంగం అంజయ్య, పిట్టల రమేష్, ఎండి. హుస్సేన్, కొప్పుల నగేష్, ద్యావ మహిపాల్ రెడ్డి, కొలుపుల ప్రవీణ్, ఇరువాల మహేందర్, నక్క శ్రీకాంత్, బోయిని పర్శరాములు, లక్ష్మా రెడ్డి, దయ్యాల రాజశేఖర్, అమ్మిగల్ల గోపాల్, కమల్ యాదవ్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ ప్రమాణ శ్రీకారం ఆలయం ఆవరణలో మంగళవారం నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై ఆలయ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం జరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా కటుకం రాజేష్ కుమార్, ధర్మకర్తలుగా గండ్ర వేణుగోపాలరావు, ద్యాగ రాజ రెడ్డి, పిట్టల రమేష్, పోతుగంటి రాజేష్, బర్కం నరసయ్య గంగాజల, నూతిపెల్లి మధు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం రావ్, మున్సిపల్ వైర్మన్ అన్నం లావణ్య అనిల్,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఏంబెరి నాగభూషణం, మధు కమల, పుప్పాల ప్రభాకర్, కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నబి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టిబాబు, మాజీ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బరకం నరసయ్య, ద్యగ గంగాధర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## సర్వాయి పాపన్న గౌడ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 2025 నూతన క్యాలెండర్ ను గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో స్థానిక కల్లూరు లోని విజయ్ ఆనంద్ ఫర్నిచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోప జిల్లా ఉప అధ్యక్షుడు బాలసాని సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులంతా ఏకంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కల్చరల్, వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు హరీష్ కుమార్ గౌడ్, జిల్లా కోశాధికారి గుర్రం సత్యనారాయణ, జిల్లా సలహాదారు కసాల లక్ష్మీనారాయణ, స్థానిక ప్రతినిధులు పోతుగంటి అంజయ్య గౌడ్, పోతుగంటి వెంకటేశ్వర్లు, తిరుమల శ్రీధర్ గౌడ్, తాడూరి సతీష్ గౌడ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓం.. శ్రీ మణికంఠాయానమ

### అయ్యప్ప ఆలయంలో అఖండ నామస్మరణ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపరశబరిమలైగా పిలువబడుతున్న జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, ఆలయక కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామిల ఆధ్వర్యంలో తెల్లవారుజామున మహా గణపతి హోమాలు నిర్వహించారు. అశేశంగా తరలివచ్చిన మాలలు ధరించిన అయ్యప్ప స్వాముల సహకారంతో, ఆలయంలో అహోరాత్రం శ్రీ అయ్యప్ప స్వామి అఖండ నామ జపపారాయణాన్ని.. వేద మంత్రోశ్చరణల మధ్య ప్రారంభించారు. ఉదయం 5గంటలకు ప్రారంభమైన అఖండ నామస్మరణ ఓం.. శ్రీ మణికంఠాయానమః అన్న నామాన్ని ఐదు వందల మందికిపైగా అయ్యప్ప స్వాములు, బుధవారం ఉదయం 7గంటల వరకు అనుక్షణం తెల్లవార్లు అయ్యప్ప స్వామి నామజపాన్ని పఠించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ప్రతియేట అయ్యప్ప స్వామి ఆలయంలో, గత 26 సంవత్సరాలుగా అఖండ నామస్మరణ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.





## నేడే పంబ ఆరాట్టు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతియేట అనావాయితీగా నిర్వహించే పంబ ఆరాట్టు ఉత్సావాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, సహాయ అర్చకులు ప్రేమ్ మిశ్రల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్ జయేందర్ గురుస్వామి తెలిపారు. సర్వ ంగా సుందరంగా అలంకరించిన స్వామి వారి స్వర్ణరథంపై సప్తవర్ణాల పుష్పాలతో అలంకరించిన పీఠంపై అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి, మేళా తాళాలతో విశేష నృత్యాలతో మాలలు ధరించిన స్వాములు వివిధ రూపాలలో వేషధారణలు చేసుకుని, ఈ ఉత్సవంలో ఆకర్షణగా నిలుస్తారని తెలిపారు. జమ్మికుంట చుట్టపక్కల ప్రాంతాలకు చెందిన వందలాది మంది అయ్యప్ప స్వాములు, వేలాది మంది అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, పట్టణ పురవీదుల్లో దారి వెంట గడప గడపకు స్వామి వారికి బిందెలతో నీరు అరగిస్తారని జయేందర్ గురుస్వామి తెలిపారు. ఈ పంబ ఆరాట్టు రథ యాత్ర శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కొనసాగుతుందని, ఆలయ పుష్కరిలో స్వామి వారికి తీర్థస్థానం జరుగుతుందన్నారు. మద్యాహ్నం ఒంటి గంటకు అక్కడనే ఆలయ ప్రాంగణంలో సుమారు రెండు వేల మందికి మహాఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జయేందర్ గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, ఎలిమిండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ఎల్లారెడ్డి గురుస్వామిలతో పాటు వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు ప్రణవ్ భరోసా

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, ఫలాలను ఇంటింటికి చేర వేసేందుకు కృషి చేస్తానని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ మండల ప్రజలకు హామీ ఇచ్చారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి ప్రణవ్ హాజరు కాగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ సమక్షంలో మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల నుండి బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని, అలాగే కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, పేదలకు మేలు చేసేందుకు త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, నాయకులు చరణ్ పటేల్, తాటిపాముల రాములు, కెత్త రవి, విజేందర్, కంభంపాటి ప్రసాద్, బొల్లం రాజిరెడ్డి, వంశీ, యుగేందర్ పాల్గొన్నారు.





## హుజురాబాద్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్గా.. శంకర్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని అతిపెద్ద పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి మంగళవారం దేవాలయ కమిటీ నియామకం చేస్తూ, దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేసారు. ఆలయ కమిటీ చైర్మన్గా పట్టణానికి చెందిన కొలిపాక శంకర్, వైస్ చైర్మన్గా బొల్లు పూర్ణచందర్లను నియమకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఆలయ కమిటీ డైరెక్టర్లుగా పట్టణానికి చెందిన ప్రతాప నాగరాజు, భూసారపు శంకర్, మాచర్ల నరేష్, ఎర్ర మధులత, గాలిబు రాజేందర్లను నియమించారు. తమ నియామానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఒడితల ప్రణవ్, నాయకులు పత్తి కృష్ణారెడ్డి, గూడురు స్వామిరెడ్డి, నేరేళ్ల మహేందర్గౌడ్లకు చైర్మన్ కొలిపాక శంకర్, కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, భక్తుల సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని శంకర్ తెలిపారు.

## పట్టణ అభివృద్ధి ప్రథమ లక్ష్యయం

### పట్టణ చివరి వార్డుల మౌలిక సదుపాయాలకు కృషి

### పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### మున్సిపల్ చైర్మన్ అడ్వాలా జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పట్టణ అభివృద్ధి ప్రథమ లక్ష్యమని పట్టణంలోని చివరి వార్డుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం పురపాలక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి అడువాల జ్యోతి లక్ష్మణ్ అధ్యక్షతన డిసెంబర్ 2024 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు గౌరవ జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి గారు హాజరు అయ్యారు.సంక్షేమము మరియు అభివృద్ధి ధ్యేయముగా కృషి - డా. సంజయ్ కుమార్ పట్టణ మౌళిక వసతుల కల్పనకు కృషి - చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ా బ ో వ్ర శివరాత్రి పండుగ పురస్కరించుకొని దేవాలయాల వద్ద సదుపాయాల కల్పనకు 12 లక్షల మంజూరుకు మరియు రంజాన్ పండుగ ఏర్పాట్ల నిమిత్తం 15 లక్షల మంజూరుకు కౌన్సిల్ ఆమోదము తెలుపడం జరిగినది. ఈ సందర్భంగా గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ ద్వారా 5 చెరువులు ముప్పల చెరువు, కండ్లపల్లి చెరువు, మోతె చెరువు, చింతకుంట, లింగం చెరువు వంటి చెరువుల్లోకి మురుగునీరు చేరడంతో నీటి వనరులు కలుషితమవుతున్నాయి.జగిత్యాల పట్టణ పారిశుధ్యం దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని, మురుగునీటి శుద్ధి ప్లాంట్ అవసరమని వాటి ఏర్పాట్ల దిశగా ముందుకు వెళ్తున్నామని జగిత్యాల పట్టణాన్ని అమృత్2 ప్లాన్ క్రింద ప్రతిపాదించి, భూగర్భ డ్రైనేజీకి ఏర్పాటు చేయవలసిందిగా మరియు జగిత్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ అభియాన్ క్రింద శీ.గి.శి మంజూరు కృషి చేస్తున్నామని, జగిత్యాలకు నవోదయ మరియు కేంద్రీయ విద్యాలయం మంజూరు విషయం గురించి, జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బీర్ పూర్ మండలం లో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు,బీర్ పూర్ మండలం లో కేజీబివి పాఠశాలకు స్థలం,నిధుల కేటాయింపు కృషి చేస్తున్నామనిజగిత్యాల నియోజకవర్గం లో క్రిషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు, జగిత్యాల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్ గల్ వాలంతరి క్షేత్రం లో ఏర్పాటు కృషి చేస్తున్నామని జగిత్యాల అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్నామని, అలాగే ప్రజలు కూడా భాద్యతగా పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ చెత్తను తడి మరియు పొడిగా వేరు చేస్తూ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్న మరియు జగిత్యాల అభివృద్ధికి 100 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేసిన సంజయన్న గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణమును స్వచ్ఛ పట్టణముగా తీర్చిదిద్దుటకు స్వచ్ఛ ఆటోలు కొనుగోలు చేసి చర్యలు తీసుకున్నామని మరియు అలాగే పండుగలు ప్రజలు అందరు సంతోషముగా నిర్వహించుకొనుటకుగాను రాబోవు శివరాత్రి పండుగ పురస్కరించుకొని దేవాలయాల వద్ద సదుపాయాల కల్పనకు 12 లక్షల మంజూరుకు మరియు రంజాన్ పండుగ ఏర్పాట్ల నిమిత్తం 15 లక్షల మంజూరుకు కౌన్సిల్ ఆమోదము తెలుపడం జరిగినదని తెలిపారు. ఇట్టి సమావేశములో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్, తహసిల్దార్, మునిసిపల్ ఇంజనీర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నిరుపేద యువతి వివాహానికి ప్రభుత్వ విప్ చేయూత

**ఎండపల్లి ,ప్రభాతవార్త**

పేదింటి ఆడపడుచు పెళ్లికి ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, 5000 పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి 3000 ,అలాగే , గ్రామ నాయకులు,సింగతి ప్రసాద్ 2000,వేనికా శ్రీనివాస్ 2000, సింగతి వెంకటస్వామి 1000, సింగతి శ్రీనివాస్ 1000,,ఆసీల తిరుపతి 1000 మొత్తం 15000 రూపాయల ఆర్థిక చేయూత నివ్వడం జరిగింది,మండలంలోని కొండా పూర్ గ్రామంలో గాజారి శంకరమ్మ కూతురు అశ్విని తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద యువతి వివాహానికి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను ,ప్రభుత్వ విప్, పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పెద్దలు మంగళ వారం వివాహా ఖర్చుల నిమిత్తం సహాయం అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి యువతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధి,సంక్షేమానికి సమ ప్రాధాన్యత

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



డిసెంబర్ 24: అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో సమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను,8 లక్షల 75 వేల విలువ గల 26 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు .. ఇప్పటికే మహిళా తల్లులకు ఉచితా బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు..వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని,మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.. ప్రతీ పెద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనీ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు 10 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ వో సి లను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల పైచీలకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.. మెరుగైన వైద్యం అందించడనికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల సంఖ్యను పెంచడం జరుగుతుందన్నారు.రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు.. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావల చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు.. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్లు మేర రైతు రుణమాఫీ చేసామన్నారు.. సాంకేతికత కారణాలవలన ఆగిపోయిన వారికి కూడ తప్పకుండా రుణమాఫి చేస్తాం అని తెలిపారు.. నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామని, ఇప్పటికే మల్రిపల్లి రిజర్వాయర్, కళికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు..2009 కంటే ముందే మన ప్రాంతంలో చందుర్తి,రుద్రంగి,ఫాజుల్ నగర్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.. గత పాలకులు మన ప్రాంతంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోలేదన్నారు..రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నా మని,కొన్ని అంశాలపై కొందరు ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. జనవరి నుండీ రేషన్ దుకాణల ద్వారా సన్నపు బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు..త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,తహశీల్దార్ డి.సుజాత,ఎంపీడీవోలు రాజు మల్హోత్రా, శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, చెరుకు శంకరయ్య, మానుకోట పర్శరములు, డిసిసి ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్,రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, సోయినేని కర్ణాకర్, సయ్యద్ ఆదిల్ పాషా, నీరటీ మల్లేశం, చిలక ప్రభాకర్, రోమాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

# పారదర్శక పనితీరుతో ప్రజల్లో విశ్వాసం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః

పోలీసుల స్నేహపూర్వక విదానం..పారదర్శక పనితీరుతో జిల్లా ప్రజలలో పోలీసులపై విశ్వాసం పెరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ వెల్లడించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వార్షిక నివేదికను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ స్థాయిలో విజిబుల్ పోలీసింగ్‌లో బాగంగా విలేజ్ పోలీస్ అధికారి (విపిఒ) వ్యవస్థ బలోపేతం చేసి శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండ ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ, విద్యార్థ బాగస్వామ్యంతో యాంటీ డ్రగ్స్ క్లబ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో మహిళా రక్షణే ధ్యేయంగా ఆపరేషన్ జ్వాల పేజ్ 2, బస్‌లో భరోసా పేజ్ 23 పేరిట ఆత్మస్థైర్యాన్ని పెంచినట్లు తెలిపారు. గ్రామాలలో విశ్వాసాన్ని నింపేందుకు యువతను పోలీసులకు మరింత చేరువగా చేసేందుకు జాబ్ మేళా, దోస్తీమీట్, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ, లైసెన్స్ మేళాలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పీ వివరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేయడంతో సత్వర న్యాయం జరుగుతుండడంతో పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. 2024లో జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి అంతరాయం, సంఘటనలు జరగకుండ పార్లమెంట్, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల పర్యటనలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2022లో 2257, 2023లో 2969, 2024లో 3106 కేసులు నమోదయినట్లు చెప్పారు. ఈ ఏడాది మొత్తం రోడ్డు ప్రమాదాలు జరిగి 205 కేసుల నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహజన్ పెర్కొన్నారు. గ్రామ స్థాయిలో 1500 మంది యువతకు సిపిఆర్, ప్రథమ చికిత్సపై శిక్షణ అందించి వారికి చికిత్స కిట్‌లు కూడ అందించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద 203లో 69, 2024లో 73 కేసులు నమోదు అయ్యాయని పోక్సో చట్టానికి సంబందించి ఈ ఏడాదిలో 47 కేసులు నమోదు చేశామని పెర్కొన్నారు. ప్రాపర్టీ రికవరీలో 2024లో 428 కేసులు కాగా వీటిలో 279 కేసులను చేదించి 48 లక్షల 53 వేల 205 రూపాయల విలువ గల ఆస్తి రికవరీ చేసినట్లు తెలిపారు. 2023 సంవత్సరంలో సైబర్ నేరాలు 54 కేసులు ఇందులో 15 కేసులు చేదించడం జరిగిందని 2024లో 64 కేసులు కాగా 14 కేసులు చేదించినట్లు ఎస్పీ తెలిపారు. వివిద నేరాలకు పాల్పడిన వ్యక్తులకు 77 మందికి కోర్టుల్లో శిక్షలు పడేలా కృషి చేశామని తెలిపారు. లోక్ అదాలత్‌లో మార్చి 16 వరకు 1354 కేసులు, సెప్టెంబర్ 28 వరకు డిసెంబర్ 14 వరకు 916 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. జిల్లాలో తరచూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న 136 మందిపై రౌడీషీట్లు అమలులో ఉన్నట్లు ఎస్పీ వివరించారు. ఈ ఏడాదిలో 3 పిడీ యాక్టులు నమోదు చేశామని జిల్లాలో దొంగిలించిన, పోగొట్టుకున్న మొబైల్స్ సిఈఐఆర్ రికవరీతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామని 812 మొబైల్స్‌ను గుర్తించి 698 ఫోన్‌లను భాదితులకు అప్పగించిండం జరిగిందని తెలిపారు. డయల్ 100 కాల్ ద్వారా ఐదు నిమిషాల వ్యవదిలో బ్లూకోల్ట్, పెట్రో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అక్రమ వడ్డీ



వ్యాపారులపై 54 కేసులు పెట్టామని 18 కేసుల్లో 17 లక్షల 34 వేల జరిమానాలు విదించామని ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. గల్ఫ్‌కు పంపిస్తామని చెప్పి మోసం చేసిన సంఘటనలో 56 కేసులు నమోదు కాగా 26 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తున్న వారిపై 116 కేసులు నమోదు చేసి 185 మందిని అరెస్ట్ చేసి 975 క్వింటాల్ల రైస్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. గేమింగ్, జూదంలో 219 మందిపై కేసులునమోదు చేసి 4 లక్షల 30 వేల 930 రూపాయలను సీజ్ చేసినట్లు తెలిపారు. గంజాయి నిందితులపై 141 హిస్టరీ షీట్స్ ఒపెన్ చేసి 41.272 కిలోలను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. జిల్లాకు వచ్చిపోయే వాహనాలను గుర్తించడానికి సరిహద్దుల్లో హై రెసుల్యూషన్ ఆటోమేటిక్ సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీటీం విద్యా సంస్థలు, బస్టాండ్‌లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో నిరంతరం నిఘా పెట్టి మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలే నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంఖ్యకు అనుగుణంగా పీఏసీఎస్ లు ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



జిల్లాలోని రైతుల సంఖ్యకు అనుగుణంగా నూతన పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు) లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకం సహకార్ సే సమృద్ధి పై జిల్లా సమీకృత కార్యాలయాల జిల్లా కమిటీ సభ్యులతో మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డీడీఎం దిలీప్ పథకం పై వివరించారు. జిల్లాలో మొత్తం 24 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన పీఏసీఎస్ లు రైతుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి అన్ని సేవలు పీఏసీఎస్ లలో రైతులకు మరింత మెరుగ్గా అందాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి రామకృష్ణ,డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద మినీ స్టేడియంని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో మినీ స్టేడియం , గ్రౌండ్ ఇండోర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్టేడియంలో కావాల్సిన మరమ్మత్తులను చేయించాలని సూచించారు. అలాగే స్విమ్మింగ్ పూల్ వాటర్ ని టెండరింగ్ ద్వారా శుభ్రపరచాలని అలాగే ఆవరణలో పిచ్చి మొక్కలను క్లీనింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో, మధు సుధను, మున్సిపల్ కమిషనర్ , చిరంజీవి,ఎమ్మార్వో, జిల్లా స్పోర్ట్స్ యూత్ అధికారి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి బండి సంజయ్ ని కలిసిన అయ్యప్ప స్వాములు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను అయ్యప్ప గురు స్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంటకు చెందిన అయ్యప్ప స్వాములు బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జమ్మికుంట ప్రాంతానికి చెందిన సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు జనవరి 5, 9 తేదీలలో శబరిమలై వెళ్లడం కొరకు మూడు నెలల క్రితం కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలు టికెట్లు బుక్ చేసుకోవడం జరిగిందని, అనివార్య కారణాల వల్ల ట్రైన్ ను రైల్వే శాఖ రద్దు చేయడంతో అయ్యప్ప స్వాములు తీవ్ర ఆందోళనకు గురై కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి స్వాములకు ఇబ్బంది కలగకుండా చూడాలని తన కార్యదర్శి ఐఎఎస్ అధికారి వంశీకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి, మణికంఠ స్వామి, రాజశేఖర్ స్వామి, గోపి స్వామి, నిఖిల్ స్వామి, మల్లేష్ స్వామి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

